ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY



5 తమిళనాడు TAMILNADU

సోమవారం 5 ఆగస్టు 2024





రోడ్లపై పరుగులు పెట్టేందుకు సిద్ధంగా వున్న కొత్త బస్సులు - బస్సులకు పచ్చజెండా ఊపుతున్న మంత్రి ఉదయనిధి

చెన్నైకి 100 కొత్త బస్సులు

- ప్రారంభించిన మంత్రి ఉదయనిధి

చెన్నై, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): చెన్నైకి వంద కొత్త బస్సులు చేరాయి. మెట్రోపాలిటన్ ట్రాన్స్‌పోర్ట్ కార్పొరేషన్ (ఎంటీసీ) ఆధ్వర్యంలో 88 కొత్త బస్సులు, 12 మరమ్మతులు చేసిన బస్సుల్ని ఆదివారం ఉదయం రాష్ట్ర క్రీడాభివృద్ధి, యువజన సంక్షేమ శాఖల మంత్రి ఉదయనిధి ప్రారంభించారు. పల్లవన్ హౌస్‌లో రవాణా శాఖ మంత్రి శివశంకర్ నేతృత్వంలో ఈ కార్యక్రమం జరిగింది. ఉదయనిధి పచ్చజెండా ఊపి బస్సులను ప్రారంభించారు. అనంతరం బస్సులు ఎక్కి పరిశీలించారు. నగరంలో కొద్దిసేపు పర్యటించారు. ఆయన వెంట మంత్రి శేఖర్‌బాబు, ఎంపీ దయానిధిమారన్, మేయర్ ప్రియ, ఉన్నతాధికారులు ఉన్నారు. కొత్తగా ప్రారంభించిన బస్సులు బ్రాడ్‌వే, కీలంబాక్కం, ఆవడి, పూందమల్లి, తిరుప్పోరూర్, తిరువొత్తియూరు, తిరువేర్కాడు, టి.నగర్, మహాబలిపురం, తిరువాన్మియూరు, తాంబరం, గుడువాంజేరి, కోవలం తదితర రూట్లలో నడపనున్నట్లు అధికారులు తెలిపారు. బ్లూ కలర్‌లో వున్న ఈ బస్సుల్లో ఆటోమేటిక్ డోర్లు, డిజిటల్ బోర్డులు, వికలాంగులు ఎక్కేందుకు ప్రత్యేక సదుపాయం, సీసీ కెమెరా తదితరాలను కూడా అమర్చారు.

విద్యార్థులకు క్రీడలూ ముఖ్యమే - మంత్రి ఉదయనిధి

టెన్త్, ప్లస్‌టూ పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించిన ప్రైవేటు స్కూళ్లకు అభినందన, క్రీడల్లో పతకాలు సాధించిన విద్యార్థినీ విద్యార్థులకు సత్కార సభ ఆదివారం ఉదయం నెహ్రూ స్టేడియంలో జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన క్రీడాభివృద్ధి శాఖ మంత్రి ఉదయనిధి పబ్లిక్ పరీక్షల్లో వందశాతం ఫలితాలు సాధించిన ప్రైవేటు స్కూళ్ల ప్రిన్సిపాళ్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేసి, అభినందించారు. నంగనల్లూరు మెట్రిక్యులేషన్ హయ్యర్ సెకండరీ స్కూలు ప్రిన్సిపాల్ డాక్టర్ కె.వాసుదేవన్, సేలయూరు జియాన్ మెట్రిక్యులేషన్ పాఠశాల ప్రిన్సిపాల్ విజయన్ సహా వివిధ పాఠశాలల ప్రిన్సిపాళ్లను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. విద్యార్థులు చక్కగా చదువుకుని, అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. ముఖ్యమంత్రి స్టాలిన్ విద్యాశాఖ కోసం పలు పథకాలు ప్రవేశపెడుతున్నారని, ప్రైవేటు స్కూళ్లలో ఉండే వసతులన్నీ ప్రభుత్వ పాఠశాలల్లో కల్పించేందుకు చర్యలు చేపడుతున్నారన్నారు. తమిళనాడు అభివృద్ధి చెందిన రాష్ట్రంగా నిలబడడానికి కారణం ద్రావిడ పాలనే అని అన్నారు. పీటీ పీరియడ్‌ను తీసేసి ఇతర సబ్జెక్టుల తరగతుల నిర్వహించవద్దని, చదువులాగే క్రీడలు కూడా విద్యార్థులకు ఎంతో ముఖ్యమన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలంటే ఆడుకోవడం కూడా ఎంతో అవసరమని మంత్రి తెలిపారు.

అన్నామలైకి పదవీ గండం?

- త్వరలో బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి మార్పు!



చెన్నై, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర బీజేపీ అధ్యక్షుడు అన్నామలైకి పదవీగండం నెలకొందా? త్వరలో రాష్ట్ర కమల దళాధిపతిని మార్చనున్నారా? అవుననే అంటున్నాయి ఆ పార్టీ వర్గాలు. ఇప్పటికే దీనిపై పార్టీ అధిష్ఠానం తగిన నిర్ణయం తీసుకుందని, రాష్ట్ర అధ్యక్ష పదవికి ఎమ్మెల్యేలు వానతి శ్రీనివాసన్, నయినార్ నాగేంద్రన్‌లో ఎవరో ఒకరిని ఎంపిక చేస్తారని ఆ వర్గాలు పేర్కొన్నాయి. గత అసెంబ్లీ ఎన్నికల్లో అన్నాడీఎంకేతో పొత్తు పెట్టుకున్న బీజేపీ గణనీయమైన స్థానాలను చేజిక్కించుకుంది. అయితే రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై నియమితులయ్యాక అన్నాడీఎంకేతో సంబంధాలు పూర్తిగా దెబ్బతిన్నాయి. అన్నామలై అన్నాడీఎంకే అధినేత్రి, దివంగత జయలలితపై అవినీతి ఆరోపణలు చేయడం వంటి వ్యవహారాలతో రెండు పార్టీల నడుమ ఉప్పునిప్పయ్యాయి. దీంతో గత లోక్‌సభ ఎన్నికల్లో బీజేపీ చిన్నాచితకా పార్టీలతో కలిసి పోటీ చేయాల్సివచ్చింది. ఈ కారణంగా రాష్ట్రం నుంచి ఒక్క స్థానాన్ని కూడా రాబట్టుకోలేక కమలదళం చతికిలబడింది. జాతీయ స్థాయిలో ప్రత్యర్థిగా ఉన్న కాంగ్రెస్ రాష్ట్రం నుంచి పది స్థానాలను కైవసం చేసుకోగా, బీజేపీ మాత్రం పూర్తిగా శూన్యహస్తాలతో మిగిలి పోవాల్సి వచ్చింది. అన్నాడీఎంకేతో మైత్రి దెబ్బతినడమే ఇందుకు ప్రధాన కారణమని, ఇందుకు అన్నామలై మాత్రమే బాధ్యుడంటూ పార్టీలోని పలువురు పెద్దలు అధిష్ఠానానికి సమాచారం చేరవేశారు. దీంతో అన్నామలైపై అధిష్ఠానం కూడా అసంతృప్తితో ఉన్నట్లు తెలుస్తోంది.

అన్నామలై ప్రస్థానం...

2021 జూలై 8న బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా అన్నామలై నియమితులయ్యారు. అంతకు ముందు కర్ణాటక ఐపీఎస్‌గా ఉన్న ఆయన.. తన పదవికి రాజీనామా చేసి స్వరాష్ట్రానికి వచ్చి.. వ్యవసాయంపై దృష్టి పెట్టారు. అనంతరం బీజేపీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై 2020లో ఆ పార్టీ సభ్యత్వం తీసుకున్నారు. పార్టీలో చేరిన ఏడాదికే రాష్ట్ర అధ్యక్షుడిగా నియమితులయ్యారు. దీనిక వెనుక బీజేపీ జాతీయ కార్యదర్శి బీఎల్ సంతోష్ ఉన్నట్లు ఆ పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. ముఖ్యంగా డీఎంకే సిద్ధాంతాలను తీవ్రంగా వ్యతిరేకించే అన్నామలై ప్రధానమంత్రి నరేంద్రమోదీ, కేంద్ర హోంమంత్రి అమిత్‌షాకు సన్నిహితుడిగా మారారు. అయితే తమ కూటమి పార్టీ అన్నాడీఎంకేను కూడా ఇరుకునపెట్టేలా ఆయన చేసిన వ్యాఖ్యలు.. ఆ రెండు పార్టీలు విడిపోవడానికి కారణమయ్యాయి. అంతేగాక పార్టీ కిందిస్థాయి శ్రేణులు కూడా ఆయన వ్యవహార శైలి పట్ల తీవ్ర అసంతృప్తితో ఉన్నట్టు తెలుస్తోంది. అయితే అధిష్ఠానం అండదండలుండడంతో పార్టీలో ఆయన మాటకు తిరుగులేకుండా పోయింది. కానీ గత లోక్‌సభ ఎన్నికల్లో పార్టీకి నిరాశాజనకమైన ఫలితాలు రావడంతో అధిష్ఠానం కూడా కొంత అసంతృప్తిగా ఉన్నట్లు సమాచారం. త్వరలో అన్నామలై ఇంగ్లాండ్ పయనమవుతున్నారు. ఆ పర్యటన కంటే ముందే బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడిగా కొత్త వ్యక్తి నియమితులవుతారని, అన్నామలైపై వేటు తప్పదని పార్టీ వర్గాలు వ్యాఖ్యానిస్తున్నాయి. అయితే ఇలాంటి ప్రచారం లోక్‌సభ ఎన్నికల ముందే విస్తృతంగా జరిగింది. కానీ ఆ తరువాత ఏం జరిగిందో కానీ అన్నామలై తన పదవిలో కొనసాగారు. ఇప్పుడు అన్నామలై స్థానంలో ఎమ్మెల్యేలు వానతి శ్రీనివాసన్, నయినార్ నాగేంద్రన్ పేర్లు వినిపిస్తున్నాయి.

నేడు ఢిల్లీకి అన్నామలై...

రాష్ట్ర జాలర్ల సమస్యలపై విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్‌తో చర్చించేందుకు అన్నామలై సోమవారం ఢిల్లీ బయలుదేరి వెళ్తున్నారు. శ్రీలంక నావికాదళం రాష్ట్ర మత్స్యకారులపై చీటికిమాటికి దాడులు చేస్తోంది. జాలర్లపై దాడులు చేయడంతో పాటు వారి పడవల్ని, వలల్ని కూడా ధ్వంసం చేస్తోంది. దీనిపై మత్స్యకారులు నెత్తీనోరు మొత్తుకున్నా ఫలితం ఉండడం లేదు. ఇప్పటికే 80 మందికి పైగా మత్స్యకారులు శ్రీలంక జైళ్లలో మగ్గుతున్నారు. తాజాగా శ్రీలంక నావికాదళం దాడిలో ఓ మత్స్యకారుడు ప్రాణాలు కోల్పోగా, మరో ఇద్దరు సముద్రంలో గల్లంతయ్యారు. దీంతో రామేశ్వరం జాలర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పరిస్థితిని వివరించేందుకు రామేశ్వరం జాలర్లుతో కలిసి అన్నామలై ఢిల్లీ బయలుదేరి వెళ్లనున్నారు. అక్కడ విదేశీ వ్యవహారాల శాఖ మంత్రి జయశంకర్‌ను కలుసుకుని శ్రీలంకపై తగిన చర్యలు చేపట్టాలని విన్నవించనున్నారు. బీజేపీ అధ్యక్షుడిని మార్పు ప్రచారం విస్తృతంగా జరుగుతుండగానే ఆయన ఢిల్లీ బయలుదేరి వెళ్తుండడం గమనార్హం.

తిరునెల్వేలి కార్పొరేషన్ మేయర్ అభ్యర్థిగా రామకృష్ణన్

- నేడు ప్రత్యక్ష ఎన్నిక

పెరంబూర్, ఆగస్టు 4: తిరునల్వేలి కార్పొరేషన్ మేయర్ డీఎంకే అభ్యర్థిగా రామకృష్ణన్ అలియాస్ కిట్టు ఎంపికయ్యారు. తిరునల్వేలి కార్పొరేషన్ మేయర్ శరవణన్ గత నెల 3వ తేది తన పదవికి రాజీనామా చేయడంతో, సోమవారం ప్రత్యక్ష పద్ధతిలో మేయర్ ఎన్నిక జరగనుంది. ఈ నేపథ్యంలో, ఆదివారం మంత్రులు కేఎన్ నెహ్రూ, తంగం తెన్నరసు కౌన్సిలర్లతో సమావేశమయ్యారు. సమావేశం అనంతరం మేయర్ అభ్యర్థిగా రామకృష్ణన్‌ను డీఎంకే అధికారికంగా ప్రకటించింది.

ఘర్షణ.. రాజీనామా.. మళ్లీ ఎన్నికలు

తిరునల్వేలి కార్పొరేషన్‌లో మొత్తం 55 వార్డులుండగా 51 వార్డుల్లో డీఎంకే, ఆ పార్టీ కూటమి అభ్యర్థులు కౌన్సిలర్లుగా ఉన్నారు. డీఎంకే కౌన్సిలర్లు అందరూ సెంట్రల్ జిల్లా మాజీ కార్యదర్శి ఎమ్మెల్యే అబ్దుల్ వహాబ్ ద్వారా టిక్కెట్లు పొందారు. గెలుపొందిన వారిలో మెజార్టీ సభ్యులు ప్రస్తుతం ఆయనకు విశ్వాసులుగా ఉన్నారు. మేయర్ శరవణన్ కూడా అబ్దుల్ వహాబ్ ద్వారా కౌన్సిలర్ టిక్కెట్టు పొందారు. కానీ, శరవణన్ మేయర్‌గా ఎన్నికైన అనంతరం ఆయనకు, అబ్దుల్ వహాబ్‌కు మధ్య విభేదాలు చెలరేగాయి. వాటి కారణంగా కార్పొరేషన్‌లో అభివృద్ధి పనులు మందగించాయని అన్నాడీఎంకే, బీజేపీ తదితర ప్రతిపక్ష పార్టీలు ఆరోపిస్తున్నాయి. అబ్దుల్ వహాబ్ మద్దతు కౌన్సిలర్లు కార్పొరేషన్ సమావేశాల్లో మేయర్‌కు వ్యతిరేకంగా గళం విప్పుతున్నారు. సమావేశాల్లో మేయర్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేయడం, పలు అభివృద్ధి పనుల్లో అవినీతి చోటు చేసుకుందని పోడియం వద్ద బైఠాయిస్తున్నారు. తిరునల్వేలి కార్పొరేషన్‌లో తలెత్తిన వివాదాన్ని పరిష్కరించేలా జిల్లా ఇన్‌చార్జి మంత్రి తంగం తెన్నరసు ఇరుతరఫు వర్గాలతో పలువిడతలుగా చర్చించినా ఫలితం లేకపోయింది. మేయర్, డీఎంకే కౌన్సిలర్ల మధ్య తలెత్తిన విభేదాలు తారాస్థాయికి చేరడంతో, మేయర్ శరవణన్ గత నెలలో తన పదవికి రాజీనామా చేశారు. ఈ నేపథ్యంలో, మేయర్ అభ్యర్థిగా రామకృష్ణన్‌ను డీఎంకే ప్రకటించింది. కొత్త మేయర్ ఎన్నిక సోమవారం ఉదయం 11 గంటలకు ప్రత్యక్ష ఎన్నిక ద్వారా జరుగనుంది.



మేయర్ అభ్యర్థి రామకృష్ణన్

ఘనంగా 'తెలుగు తరుణి' వార్షికోత్సవం



కమలాకర రాజేశ్వరిని సత్కరిస్తున్న నిర్వాహకులు

వేళచ్చేరి, ఆగస్టు 4: నగరంలోని 'తెలుగు తరుణి' సంస్థ 9వ వార్షికోత్సవం మైలాపూర్ లజ్ చర్చి రోడ్డులో ఉన్న 'ఆంధ్ర మహిళా సభ'లో ఆదివారం సాయంత్రం ఘనంగా జరిగింది. ఈ వేడుకలను శుభారంభం చేస్తూ తెలుగు తరుణుల బృందం 'మా తెలుగు తల్లికి మల్లెపూదండ....' అంటూ ప్రార్థనా గీతం ఆలపించింది. అనంతరం అరుణా శ్రీనాథ్ నేతృత్వంలో తెలుగు తరుణులు 'వినాయక ప్రార్థన' తెలుగు ప్రాశస్త్యం తెలిపే పాటను వీనులవిందుగా గానం చేశారు. ఆ పిమ్మట సంస్థ అధ్యక్షురాలు కె.రమణి సభను స్వాగతిస్తూ ప్రసంగించగా, కార్యదర్శి పి.దేవసేన వార్షిక నివేదికను సమర్పించారు. సంస్థ వార్షికోత్సవం సందర్భంగా ఏటా ఏదేని ఒక రంగంలో ప్రతిభ కనబరచిన మహిళామణిని 'శ్రీకాంత' పురస్కారంతో సన్మానించడం ఆనవాయితీ అని చెబుతూ సంస్థ నిర్వాహకులు, సీనియర్ పాత్రికేయురాలు కమలాకర రాజేశ్వరిని సన్మానించారు. సభకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆమె తన ప్రసంగంలో... మంచి వ్యక్తి ఆలోచన ఎప్పటికీ వృథాగా పోదని, అది ఎందరికో స్ఫూర్తినిస్తుందన్నారు. అలాగే, కీర్తిశేషులు డాక్టర్ మాజేటి జయశ్రీ ఆలోచన నుంచి అంకురించిన తెలుగు తరుణి దీపం ఎందరో తరుణులకు స్ఫూర్తినిస్తూ కె.రమణి ఆధ్వర్యంలో నేడు అది భూజమైందని, అది ఇంకా శాఖోపశాఖలుగా విస్తరిల్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా విచ్చేసిన డాక్టర్ సుమబాలను నిర్వాహకులు సత్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... తెలుగు తరుణి సంస్థను అభినందించి ధన్యవాదాలు తెలిపారు. ఆపై స్టార్ సింగర్ విజేతగా నిలిచిన చిన్నారి శ్రేయాన్వికి చిరు సత్కారం గావించారు. 10, 12 తరగతుల్లో ప్రతిభ కనబరిచిన తెలుగు విద్యార్థులకు ప్రోత్సాహక నగదు బహుమతిని అందజేశారు. కాగా కార్యక్రమంలో భాగంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరింపజేశారు. సంస్థ సభ్యురాలు అపర్ణ నేతృత్వంలో తెలుగు తరుణులు చేసిన నృత్యం ఆద్యంతం హృద్యంగా సాగింది. సంస్థ సభ్యురాలు శైలజ వ్యాఖ్యాతగా వ్యవహరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అఖిల భారత తెలుగు సమాఖ్య అధ్యక్షుడు డాక్టర్ సీఎంకే రెడ్డి.. తెలుగు విద్యార్థులకు, తల్లిదండ్రులకు కొన్ని సూచనలు చేశారు.

ఆడి అమావాస్యతో తగ్గిన చేపల ధర

- కాశిమేడులో రోడ్డుపై పారబోత
- ఎగబడిన ప్రజలు



చెన్నై, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): ఆడి అమావాస్య కారణంగా ప్రజలు మాంసాహారానికి దూరంగా ఉండడంతో చేపల ధర ఒక్కసారిగా పడిపోయింది. దీంతో సముద్రంలో పట్టుకొచ్చిన చేపల్ని గోడౌన్లలో నిల్వచేయలేక, చార్జీలు చెల్లించి ఎగుమతి చేయలేక మత్స్యకారులు కాశిమేడు మార్కెట్ వెలుపల రోడ్డుపైనే పారబోశారు. దీంతో వాటిని ఏరుకునేందుకు ప్రజలు ఎగబడ్డారు. కాశిమేడు మార్కెట్‌కు ఆదివారం భారీగా చేపల దిగుమతి కాగా, అందులో వంజరం, ఒవ్వాల్ తదితర చేపలు అధికంగా ఉన్నాయి. అయితే ఆదివారం ఆడి అమావాస్య కావడంతో గతవారం కంటే ఈ వారం చేపల ధర గణనీయంగా తగ్గింది. ప్రజలు కూడా వాటిని కొనుగోలు చేసేందుకు స్వల్పంగా వచ్చారు. ఆదివారం వేకువజామునే వచ్చిన ఓ బోటులో కోళిమీన్, ఓరా చేపలు 2 టన్నులకు పైగా వచ్చాయి. వాటిని ఐస్ బాక్సుల్లో పెట్టి భద్రపరిచేందుకు తగిన స్థలం లేకపోవడం, తగిన ధర లేకపోవడంతో మత్స్యకారులు వాటిని అలాగే మార్కెట్ వెలుపల నేలపై పారబోసి వెళ్లిపోయారు. ఉదయాన్నే చేపల కొనుగోలు చేసేందుకు వచ్చిన ప్రజలు.. నేలపై పడివున్న చేపల్ని చూసి సంభ్రమాశ్చర్యాలకు గురయ్యారు. అనంతరం ఆ చేపల్ని తీసుకునేందుకు ఎగబడ్డారు. ఈ సందర్భంగా అక్కడ కొద్దిసేపు తొక్కిసలాట నెలకొంది. కోళి, ఓరా చేప ఒక్కొక్కటి 2 కిలోల వరకూ వుంది. ఆ చేపల్ని ఐస్‌బాక్సుల్లో వేసిపెడితేనే నిల్వవుంటాయి. లేనిపక్షంలో స్వల్ప సమయానికే పాడైపోతాయి. నిజానికి ఈ చేపల్ని తినడానికి చెన్నైవాసులు పెద్దగా సుముఖత చూపరని, ఆ చేపల్ని కేరళవాసులే అధికంగా తింటారని, వాటిని కేరళకు ఎగుమతి చేయాలంటే ధర గిట్టుబాటు కానందునే వాటిని అక్కడ వదిలేసినట్లు స్థానిక జాలరులు తెలిపారు. ఇదిలా వుండగా ఆదివారం కాశిమేడు మార్కెట్లో కిలో వంజరం రూ.900, ఒవ్వాల్ రూ.400, శంకర రూ.200, షీలా రూ.200, రొయ్యలు రూ.250, కడమ రూ.100 పలికాయి.

కోలాహలంగా ఆడి అమావాస్య

- పుణ్యతీర్థాల్లో పితృదేవతలకు తర్పణాలు



శ్రీరంగం అమ్మ మండపంలో పూజలు



కిక్కిరిసిన కన్నియాకుమారి తీరం



తిరుచెందూర్ బంగాళాఖాతం తీరంలో భక్తుల సందడి



కుంభకోణం కావేరి పుష్కరఘాట్‌లో పితృదేవతలకు పూజలు

ప్యారీస్, ఆగస్టు 4: ఆడి అమావాస్య పర్వదినం సందర్భంగా ఆదివారం రాష్ట్రవ్యాప్తంగా ప్రజలు సముద్ర తీరం, కావేరి, తామ్రభరణి, త్రివేణి సంగమం, భవానీ కుడిదురై, హొగెనేకల్ తదితర తీరప్రాంతాల్లో స్నానమాచరించి తమ పితృదేవతలకు తర్పణాలు వదిలారు. తూత్తుకుడి జిల్లా తిరుచెందూర్, వువ్వరి, కన్నియాకుమారి త్రివేణి సంగమం, తిరుచ్చి జిల్లా శ్రీరంగం అమ్మ మండపం, తెన్‌కాశి జిల్లా తామ్రభరణి, పాపనాశం తీర్థ ప్రాంతాలు, రామనాథపురం జిల్లా రామేశ్వరంలోని అగ్ని తీర్థం, తిరునల్వేలి జిల్లా అంబాసముద్రం, తంజావూరు జిల్లా కుంభకోణం భగవత్ పుష్కర ఘాట్, డబీర్ ఘాట్, తిరుమంజనం ఘాట్, కల్లనై డ్యాం, తిరుకాట్టుపల్లి కావేరి తీరం, తిరువారూరు కమలాలయ పురం, మైలాడుదురై తులా ఘాట్, నాగపట్టినం, కరూర్, పుదుకోట, పెరంబలూరు, అరియలూరు, కారైక్కాల్ జిల్లాల్లో ఉన్న నీటివనరులు, తిరువళ్లూర్ వీరరాఘవ పెరుమాళ్ ఆలయం, రామేశ్వరం రామనాథస్వామి ఆలయాలు భక్తులతో కిటకిటలాడాయి. శనివారం రాత్రి నుంచే భక్తులు వ్యాన్లు, బస్సులు తదితర వాహనాల్లో పుష్కర ఘాట్లకు చేరుకున్నారు. ఆదివారం తెల్లవారుజామున 4 గంటల నుంచే పుణ్యస్నానాలు ఆచరించి పితృదేవతలకు తర్పణాలు వదిలారు.

రామనాథుడి ఆలయంలో

ఆడి అమావాస్యను పురస్కరించుకొని రామేశ్వరం రామనాథస్వామి ఆలయంలో తెల్లవారుజామున 4 గంటల నుంచి ఉదయం 5.30 గంటల వరకు స్ఫటిక లింగ పూజలను శివాచార్యులు శాస్త్రోక్తంగా నిర్వహించారు. 9 గంటలకు పర్వతవర్ధిని అంబాళ్‌ను బంగారు పల్లకీలో అగ్నితీర్థ కడలి తీరానికి ఊరేగింపుగా తీసుకెళ్లారు. తీర ప్రాంతాల్లో వరుసగా కూర్చొని బియ్యం, పండ్లు, కూరగాయలు, పూలు, తాంబూలం తదితరాలను నీటిలో తర్పణంగా వదిలారు. అలాగే, స్థానిక వడపళని సుబ్రమణ్యస్వామి ఆలయం, మైలాపూర్ కపాలేశ్వర ఆలయం, ప్యారీస్ కందస్వామి ఆలయం, తీర్థకొలనులు సహా మెరీనా బీచ్, తిరునల్వేలిలో ప్రసిద్ధిచెందిన కుత్రాలం జలపాతం, తేని సురళి జలపాతాల వద్ద భక్తులు ఆడి అమావాస్య పూజలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. విరుదునగర్ జిల్లా వత్తిరాయిరుప్పు సమీపంలో ప్రసిద్ధిచెందిన చదురగిరి సుందర మహాలింగం ఆలయంలో తెల్లవారుజామున 5 గంటల నుంచి భక్తులను దర్శనానికి అనుమతించారు. డెల్టా జిల్లాల్లో ఉన్న ఆలయాల వద్ద పెద్దసంఖ్యలో క్యూలైన్లలో బారులు తీరిన భక్తులు స్వామివార్లను దర్శనం చేసుకున్నారు.

సమాచార ధ్వని

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

ఐసిఎఫ్, ఆగస్టు 4: లైన్లలో చేపట్టనున్న మరమ్మ తుల కారణంగా దిగువ ప్రాంతాల్లో సోమవారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 2 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదని విద్యుత్ బోర్డు పేర్కొంది.

- తిరువాన్మియూర్: కామరాజర్ నగర్ 1 నుంచి 3వ వీధులు, వెస్ట్ అవెన్యూ, రంగనాథపురం 16 నుంచి 20 క్రాస్ వీధులు, ఇందిరా నగర్, వళ్లువర్ నగర్ రెండో అవెన్యూ
- రాజాఅన్నామలై పురం: గాంధీ నగర్ 2వ మెయిన్ రోడ్డు, అమరావతి 4వ మెయిన్ రోడ్డు
- తాంబరం: మేఘల నగర్, టీఎన్‌హెచ్‌బీ కాలనీ, భారతినగర్, అన్నై అవంతికా నగర్, శివన్‌పడై వీధి, వావూసీ వీధి, ఉలగనాథపురం, జ్యోతి నగర్, రామ నాథపురం, శక్తిగణపతి నగర్, ఎర్నావూర్

మడిపాక్కంలో ట్రాఫిక్ మార్పులు

ఐసిఎఫ్, ఆగస్టు 4: స్థానిక మడిపాక్కం మెయిన్ రోడ్డు - కీల్‌కట్టలై జంక్షన్ వరకు చేపట్టనున్న మెట్రో రైలు పనుల కారణంగా ఈనెల 4న ఆదివారం నుంచి పనులు పూర్తయ్యే వరకు ట్రాఫిక్ మార్పులు అమలులో ఉంటాయని పోలీసులు తెలిపారు.

- కీల్‌కట్టలై నుంచి మడిపాక్కం మీదుగా వెళ్లే ఎంటీసీ బస్సులు, ఇతర చిన్నరకం వాహనాలు యథావిధిగా వెళ్లవచ్చు.
- కైవేలి నుంచి కీల్‌కట్టలై మీదుగా వెళ్లే ఎంటీసీ బస్సులు, చిన్నరకం వాహనాలు శబరి రోడ్డులో ఎడమవైపు తిరిగి లేక్‌వ్యూ రోడ్డు - రాజేంద్రనగర్ రోడ్డు - మేడవాక్కం ప్రధాన రహదారి మీదుగా కీల్‌కట్టలై చేరుకోవాలి.
- మడిపాక్కం నుంచి కీల్‌కట్టలై మీదుగా వెళ్లే ఎంటీసీ బస్సులు, చిన్నరకం వాహనాలు ఎడమ వైపు తిరిగి శబరి రోడ్డు మీదుగా వెళ్లాలి. అనం తరం లేక్‌వ్యూ రోడ్డు - రాజేంద్ర నగర్ రోడ్డు, మేడ వాక్కం ప్రధాన రహదారి మీదుగా కీల్‌కట్టలై చేరు కోవాలి.
- భారీ వాహనాలు మేడవాక్కం మెయిన్ రోడ్డులో వెళ్లకుండా కీల్‌కట్టలై జంక్షన్, మడిపాక్కం జంక్షన్, పొన్నియమ్మన్ ఆలయ జంక్షన్‌లో ఎడమవైపు లేదా కుడివైపు తిరిగి గమ్యస్థానాలు చేరుకోవచ్చు.

రాష్ట్రంలో పెరిగిన ఏనుగుల సంఖ్య

ఐసిఎఫ్, ఆగస్టు 4: రాష్ట్రంలో 102 ఏనుగులు పెరి గాయి. తమిళనాడు, కర్ణాటక, కేరళ, ఆంధ్ర సరిహద్దు జిల్లాల్లో ఏనుగుల గణన మే 23 నుంచి 25వ తేది వరకు చేపట్టగా, రాష్ట్రంలో 26 అటవీ విభాగాల్లో జరి గింది. ఈ గణనలో 1,836 మంది అటవీ శాఖ సిబ్బంది, 342 మంది స్వచ్ఛంద సంస్థల కార్యకర్తలు పాల్గొన్నారు. రాష్ట్రంలో 2023లో 2,961గా ఉన్న ఏను గుల సంఖ్య ప్రస్తుతం 3,063కు పెరిగిందని అటవీ శాఖ అధికారులు తెలిపారు.

ముగ్గురు కార్పొరేషన్ కమిషనర్ల బదిలీ

ఐసిఎఫ్, ఆగస్టు 4: ముగ్గురు కార్పొరేషన్ కమిష నర్లు, ఆరుగురు మున్సిపల్ కమిషనర్లు సహా 25 మంది బదిలీ అయ్యారు. కాంచీపురం, తంజావూరు, కడలూరు కార్పొరేషన్ కమిషనర్లు, తిరువేర్కాడు, పుదుకోట, ఊటీ, తేని, అల్లినగరం, విల్లుపురం, కొడైకె నాల్‌కమిషనర్లు వివిధ ప్రాంతాలకు బదిలీ అయ్యారు.

కరూర్‌లో పవన విద్యుత్ కేంద్రం

ఐసిఎఫ్, ఆగస్టు 4: కరూర్ జిల్లాలో 198 మెగా వాట్ల సామర్థ్యంతో పవన విద్యుత్ కేంద్రం నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. టాటా గ్రూప్‌కు చెందిన టాటా పవర్ సంస్థ ఈ కేంద్రాన్ని ఏర్పాటు చేస్తోంది. ఇది మినహా ఈ సంస్థ తూత్తుకుడి జిల్లా కయత్తారులో 100 మెగావాట్లతో సోలార్ విద్యుత్ కేంద్రం ఏర్పాటు చేయనుంది.

23 మంది మహిళలకు చేపల దుకాణాల కేటాయింపు

ఐసిఎఫ్, ఆగస్టు 4: స్థానిక సైదాపేటలో 23 మంది మహిళలకు ప్రభుత్వం చేపల దుకాణాలు కేటాయిం చింది. 2023లో మిచౌంగ్ తుఫాను దెబ్బకు రోడ్డు పక్కన చేపల వ్యాపారం చేసే మహిళలు నష్టపో యారు. వారికి రూ.27 లక్షలతో జోన్స్ రోడ్డులో చేపల మార్కెట్ నిర్మించారు. అందులో తుఫాను బాధిత మహిళలు 23 మందికి దుకాణాలను అధికారులు కేటాయించారు.

తాత్కాలిక విద్యుత్ కనెక్షన్ల నిలిపివేత

ఐసిఎఫ్, ఆగస్టు 4: ప్రభుత్వ పథకాలకు ఒప్పంద దారుల పేరుతో తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు మంజూరు చేయడాన్ని నిలిపివేసినట్లు విద్యుత్ బోర్డు అధికారులు తెలిపారు. ప్రభుత్వ పథకాల పనులు చేపట్టే కొందరు ఒప్పందదారులు తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు పొంది పనులు పూర్తయిన అనంతరం బిల్లులు చెల్లించడం లేదు. దీనిపై దృష్టి సారించిన విద్యుత్ శాఖ, తాత్కాలిక విద్యుత్ కనెక్షన్లు ఇవ్వడాన్ని నిలిపివేస్తూ ఉత్తర్వులు జారీ చేసింది.

పరీక్షలు, ఫలితాల ప్రకటన విడుదల

ఐసిఎఫ్, ఆగస్టు 4: పరీక్షా ఫలితాలు, పరీక్షల ప్రక టనలను మద్రాసు విశ్వవిద్యాలయం విడుదల చేసింది. యూజీ కోర్సుల మొదటి సెమిస్టర్ నుంచి ఐదో సెమిస్టర్ వరకు, పీజీ, బిజినెస్ కోర్సులకు సంబంధించిన పరీక్షలు ఏప్రిల్‌లో జరిగాయి. ఆ పరీక్షా ఫలితాలను https://egovernance.unom.ac.in/results/, http-s://Exam.unom.ac.in లో వర్శిటీ విడుదల చేసింది. అలాగే, 2021-22లో యూజీ కోర్సులు, 2022-23లో పీజీ, బిజినెస్ కోర్సుల్లో చేరిన వారు ఈనెల 6 నుంచి 10వ తేది వరకు టీటీటీ.ఢా ర్ప్బ్ఛి.జీ లో రూ.1,000 చెల్లించి రీ వాల్యుయేషన్ లకు దరఖాస్తు చేసుకోవాలని తెలిపింది. అలాగే, సెమిస్టర్ పరీక్షల్లో ఫెయిలైన వారు ఈ నెల 7 నుంచి 12వ తేది వరకు అదే వెబ్‌సైట్‌లో దరఖాస్తు చేసు కొని సప్లిమెంటరీ పరీక్షలకు హాజరుకావచ్చని పేర్కొంది.

ఐదు స్టార్ హోటళ్లలో బార్ల మూసివేత

ఐసిఎఫ్, ఆగస్టు 4: ప్రభుత్వ నిబంధనలు ఉల్లం ఘించి నడుస్తున్న ఐదు ప్రైవేటు స్టార్ హోటళ్లలో బార్లు మూసివేయాలని ఎక్సైజ్ శాఖ కమిషనర్ ఉత్త ర్వులు జారీ చేశారు. చెన్నైలోని రట్టాసోమర్‌సెట్, తాజ్ క్లబ్ హౌస్, వీపీఏ హోటల్స్ (రాడిసన్ బ్లూ), హయత్ రీజెన్సీ, ది పార్క్ అనే ఐదు హోటళ్లలో ఎఫ్ ఎల్-3 బార్లు ప్రభుత్వ లైసెన్స్ పొంది పని చేస్తు న్నాయి. అయితే ఈ బార్లలో టాస్మాక్ నిబంధనలు ఉల్లంఘించి మద్యం విక్రయాలు, ఇతర కార్యక్ర మాలు జరుగుతున్నట్లు ఫిర్యాదులందడంతో, బార్ల లైసెన్స్ రద్దుచేయడంతో పాటు వాటిని మూసివేయా లని ఉత్తర్వులు జారీ అయ్యాయి.

రేపు చెంగల్పట్టు జిల్లాకు సెలవు

ఐసిఎఫ్, ఆగస్టు 4: ఆడిపూరం ఉత్సవాలను పుర స్కరించుకొని చెంగల్పట్టు జిల్లాకు కలెక్టర్ అరుణ్‌రాజ్ సెలవు ప్రకటించారు. మేల్‌మరువత్తూర్ ఆదిపరాశక్తి సిద్ధర్ పీఠంలో ఆడిపూరం ఉత్సవాలు మంగళవారం జరగనున్నాయి. ఈ ఉత్సవాలను పురస్కరించుకొని జిల్లాకు స్థానిక సెలవు ప్రకటించిన కలెక్టర్, ఆ రోజుకు బదులుగా ఈనెల 31వ తేది (శనివారం) పనిదినంగా ప్రకటించారు.

రాష్ట్రవ్యాప్తంగా 17 మంది ఐపీఎస్ అధికారుల బదిలీ

పెరంబూర్, ఆగస్టు 4: తిరునల్వేలి నగర పోలీసు కమిషనర్‌గా రూపేష్‌కుమార్ మీనా నియమితులైన నేపథ్యంలో, రాష్ట్రవ్యాప్తంగా 17 మంది ఐపీఎస్ అధి కారులు బదిలీ అయ్యారు. ఈ మేరకు రాష్ట్రప్రభుత్వ హోం శాఖ కార్యదర్శి ధీరజ్‌కుమార్ ఆదివారం ఉత్త ర్వులు జారీ చేశారు. విగ్రహాల అక్రమ తరలింపు నిరోధక విభాగం డీజీపీ శైలేష్‌కుమార్ యాదవ్ పోలీసు హౌసింగ్ కార్పొరేషన్ అధ్యక్షుడిగా నియమి తులయ్యారు. ఈ పదవిలో గతంలో చెన్నై పోలీస్ కమిషనర్‌గా బాధ్యతలు నిర్వహించిన ఏకే విశ్వనా థన్ గత నెల 31వ తేది పదవీవిరమణ పొందారు. విగ్రహాల అక్రమ తరలింపు నిరోధక విభాగం ఐజీగా ఉన్న దినకరన్, ఆ విభాగంలో శైలేష్‌కుమార్ యాదవ్ బాధ్యతలను అదనంగా చూస్తారు. జనరల్ డివిజన్ ఐజీ డి.సెంథిల్ కుమార్ పశ్చిమ డివిజన్ ఐజీగా నియమితులయ్యారు. అక్కడ ఐజీగా పనిచే స్తున్న భువనేశ్వరి ఎస్టాబ్లిష్‌మెంట్ డివిజన్ ఐజీగా బదిలీ అయ్యారు. అక్కడ ఐజీగా పనిచేసిన రూపేష్ కుమార్ మీనా తిరునల్వేలి పోలీసు కమిషనర్‌గా నియమితులయ్యారు. రాష్ట్ర మానవ హక్కుల కమి షన్ ఐజీ మహేందర్‌కుమార్ రాథోడ్ సామాజిక న్యాయం, మానవ హక్కుల విభాగం ఐజీగా నియ మితులయ్యారు. అక్కడ పనిచేసిన ఐజీ పి.చాముం డేశ్వరి జనరల్ డివిజన్ ఐజీగా బదిలీ అయ్యారు. క్రైం బ్రాంచ్ ఐజీ రాధిక చెన్నై సెంట్రల్ క్రైం బ్రాంచ్ అదనపు పోలీసు కమిషనర్‌గా నియమితులయ్యారు. అక్కడ పనిచేస్తున్న వీకే సెంథిల్‌కుమార్ క్రైం బ్రాంచ్ ఐజీగా నియమితులయ్యారు. పోలీసు సంక్షేమ విభాగం ఐజీ నజ్మల్ హోదా ఆధునికీకరణ విభాగం ఐజీగా నియమితులయ్యారు. తిరునల్వేలి పోలీసు కమిషనర్‌గా పనిచేసిన పి.మూర్తి తిరున ల్వేలి డీఐజీగా బదిలీ అయ్యారు. అక్కడ పనిచేస్తున్న ప్రవేశ్‌కుమార్ చెన్నై నార్త్ జోన్ జాయింట్ పోలీసు కమిషనర్‌గా నియమితులయ్యారు. అభిషేక్ దీక్షిత్ రైల్వే డీఐజీగా బదిలీ అయ్యారు. దిండుగల్ డీఐజీ అభినవ్‌కుమార్ రామనాథపురం డీఐజీగాను, అక్కడ పనిచేస్తున్న ఎం.దురై పోలీసు సంక్షేమ శాఖ డీఐ జీగా బదిలీ అయ్యారు. చెన్నై ట్రాఫిక్ పోలీస్ జాయింట్ కమిషనర్ దేవరాణి వేలూరు డీఐజీగాను, అక్కడ పనిచేస్తున్న సరోజ్‌కుమార్ ఠాకూర్ చెన్నై ఈస్ట్ జోన్ జాయింట్ కమిషనర్ ఆఫ్ పోలీస్‌గా నియమితులయ్యారు.

నీలగిరి జిల్లాలో భూమిలో పగుళ్లు

● అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన జిల్లా యంత్రాంగం


బీటలు వారిన భూమి

పెరంబూర్, ఆగస్టు 4: నీలగిరి జిల్లా గూడ లూరులో గతం వారం కురిసిన భారీ వర్షాలతో కోక్కల్ గ్రామంలో భూమి బీట లు వారి కొన్ని ఇళ్లు దెబ్బతి న్నాయి. జిల్లాకు అతి భారీ వర్షసూచన హెచ్చ రికలు జారీ అయిన నేపథ్యంలో, కోక్కల్ గ్రామస్తులు జిల్లా యంత్రాంగం ఏర్పా టుచేసిన పునరావాస శిబిరాలకు తరలివెళ్లాలని అధికారులు సూచించారు. ఒక వేళ మళ్లీ విపత్తులు తలెత్తితే గూడలూరు వీఏఓ, ఆర్ఐ, తహసీల్దార్‌లను సంప్ర దించాలని గ్రామస్తులకు ఫోన్ నెంబర్లు అందజేశారు.

దెబ్బతిన్న ఆలయ ఆర్చి తొలగింపు



పెరంబూర్, ఆగస్టు 4: లారీ ఢీకొనడంతో దెబ్బతిన్న సమ యపురం ఆలయ ప్రవేశ ద్వారా న్ని సాంకేతిక నిపుణుల సూచ నలతో రాత్రికి రాత్రే తొలగిం చారు. ఆ ద్వారంలో ఏర్పాటు చేసిన వినాయకుడు, మారియ మ్మన్, మురుగన్ విగ్రహాలను భారీ క్రేన్ సాయంతో మరో చోటుకు తరలించారు. ధాన్యం బస్తాల లోడుతో వస్తున్న లారీ ఢీకొనడంతో సమయపురం మారియ మ్మన్ ఆలయ ప్రవేశ ద్వారం దెబ్బతిన్న విషయం తెలిసిందే.

తిరుచెందూర్‌లో అన్బుమణి రాందాస్ ప్రత్యేక యాగం


అన్బుమణి తులాభారం

ఐసిఎఫ్, ఆగస్టు 4: తిరుచెం దూర్ సుబ్రమణ్య స్వామి ఆల యంలో పీఎంకే అధ్యక్షుడు డాక్టర్ అన్బుమణి రాందాస్ ప్రత్యేక యాగం నిర్వహించి స్వామివారిని దర్శించుకున్నారు. అన్బుమణి - సౌమ్య దంప తులు ఆదివారం వేకువజా మున సుబ్రమణ్య స్వామి ఆల యానికి చేరుకొని స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయంలో ఉన్న తులా భారంలో కూర్చొని బియ్యాన్ని ఆలయానికి అందజేశారు. మూలవిరాట్టు, షణ్ము ఖుడు, గురు భగవాన్ సన్నిధుల్లో పూజలు నిర్వహించి, శత్రుసంహార యాగం జరిపించారు. ఈ కార్యక్రమంలో పార్టీ దక్షిణ జిల్లా కార్యదర్శి పరమగురు, జిల్లా అధ్యక్షుడు శివపెరుమాళ్ తదితరులు పాల్గొన్నారు.

తలపై కొబ్బరి కాయలు కొట్టించుకుని మొక్కులు తీర్చుకున్న భక్తులు


తలపై కొబ్బరి కాయ కొడుతున్న పూజారి

ఐసిఎఫ్, ఆగస్టు 4: కరూర్ జిల్లా కులితలై మేట్టు మహాదానపురంలో ఉన్న మహాలక్ష్మి అమ్మవారి ఆలయ ఉత్సవంలో భక్తులు కొబ్బరి కాయలు తలపై కొట్టించుకుని మొక్కు లు తీర్చుకున్నారు. 500 ఏళ్లనాటి ఈ ఆలయంలో ఏటా ఆడిపెరుక్కు మరుసటిరోజు ఆడి 19వ రోజున భక్తులు తలపై కొబ్బరికాయలు కొట్టించుకుని మొక్కులు చెల్లిం చడం ఆనవాయితీ. ఇందుకోసం భక్తులు ఆడి మాసం మొదటి రోజు నుంచి 18 రోజులు వ్రతమాచరించి 19వ రోజున మొక్కులు చెల్లించుకుంటారు. ఆదివారం జరిగిన కార్యక్రమంలో వ్రతమాచరించిన మహిళా, పురుష భక్తులు 600 మందికి పైగా ఉదయం 6 గంటల నుంచే ఆలయం ముందు క్యూలో నిల్చొని తలపై కొబ్బరికాయలు కొట్టించుకున్నారు. అనంతరం అమ్మవారికి ప్రత్యేక పూజలు, దీపారాధనలు నిర్వహించి, భక్తులకు ప్రసాదాలు అందించారు.

బిసెంట్ నగర్‌లో ఆక్రమణల తొలగింపు

ఐసిఎఫ్, ఆగస్టు 4: స్థానిక బిసెంట్ నగర్ సముద్రతీరంలో 44 అక్రమ దుకా ణాలను కార్పొరేషన్ అధికారులు తొలగించారు. మెరీనా తీరం తర్వాత బిసెంట్ నగర్ సముద్రతీరాన్ని ఎక్కువగా సందర్శిస్తుంటారు. ఈ ప్రాంతంలో హోటళ్ల సహా 500 దుకాణాలున్నాయి. ఇవి సముద్రతీరానికి దగ్గరగా ఉండడంతో పర్యా టకులకు అంతరాయంగా ఉన్నట్లు కార్పొరేషన్‌కు ఫిర్యాదులందాయి. తీరానికి 20 మీటర్లలోపు ఉన్న దుకాణాలు తొలగించాలని దుకాణ యజమానులకు నోటీ సులు జారీ చేసి తొలగించారు.

ఘనంగా పుదుచ్చేరి సీఎం రంగస్వామి జన్మదినం

పుదుచ్చేరి, ఆగస్టు4(ఆంధ్రజ్యోతి): పుదుచ్చేరి ముఖ్యమంత్రి రంగస్వామి 75వ జన్మదిన వేడుకలను ఆదివారం ఘనంగా జరుపుకున్నారు. సీఎం రంగస్వామికి రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రాష్ట్ర ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ తదితర ప్రముఖులు ఫోన్ ద్వారా జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. పుదుచ్చేరి లాస్‌పేటలో ఉన్న సీఎం రంగస్వామి నివాసంలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎన్నార్ కాంగ్రెస్ నిర్వాహకులు, ప్రభుత్వ అధికారులు, ప్రజలు నేరుగా కలుసుకొని శుభాకాంక్షలు తెలియజేశారు.

కారు, ఆటో ఢీ

ఇద్దరి మృతి, ఐదుగురికి గాయాలు

చెన్నై, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): టైరు పేలడంతో అదుపు తప్పిన కారు ఎదు రుగా వచ్చిన ఆటోను ఢీకొంది. ఈ ఘటనలో ఇద్దరు మహిళలు మృతి చెందగా, మరో ఐదుగురు గాయపడ్డారు. ఆదివారం వేకువజామున జరిగిన ఈ ఘటన వివరాలిలా వున్నాయి. చెన్నైకి చెందిన ఓ కుటుంబం బస్రూట్టిలోని ముత్తాండికుప్పం కరుప్పుస్వామి ఆలయానికి వెళ్లి ఆడి అమావాస్య పూజల్లో పాల్గొనింది ఆదివారం వేకువజామున ఆటోలో ఇంటికి వెనుతిరగ్గా, పణిక్కన్‌కు ప్పం వద్ద ఎదురుగా వచ్చిన కారు ఢీకొంది. దీంతో ఆటోలో ప్రయాణిస్తున్న మైలాపూర్ విశాలాక్షి గార్డెన్‌కు చెందిన అన్నాడీఎంకే నాయకురాలు గౌరి(56), బస్రూట్టి సూరకుప్పానికి చెందిన అంజాపులి(40) అక్కడికక్కడే మరణించారు. ఈ ఘటనలో విశాలాక్షిగార్డెన్‌కు చెందిన పరమేశ్వరి, తిరువళ్లువర్ నగర్‌కు చెందిన నిలవళగి, అంబేద్కర్ నగర్‌కు చెందిన మణికంఠన్, ఆటోడ్రైవర్ రామ చంద్రన్, మైలాపూర్‌కు చెందిన లిల్లీ గాయపడ్డారు. చుట్టుపక్కల వారు వారిని అంబులెన్సు ద్వారా బస్రూట్టి ఆసుపత్రికి తరలించారు.

'ఫుడ్ ఆఫ్ మద్రాస్' ప్రదర్శనకు విశేష స్పందన



చెన్నై, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): హెర్మొసో మోడల్ స్టూడియో ఆధ్వ ర్యంలో నగరంలో శని వారం సాయంత్రం జరి గిన ఫుడ్, లైఫ్‌స్టయిల్ ప్రదర్శనకు విశేష స్పం దన లభించింది. ఐశ్వర్యా పృథ్వి, కేకే విజయ్ దీనిని లాంఛనంగా ప్రారం భించగా రేణుకా ప్రవీణ్, తేజు అశ్విని, సంజనా సారధి, వీజే ప్రదోష్ వంటి వివిధ రంగాలకు చెందిన ప్రముఖులు కూడా పాల్గొన్నారు. ఇనారి జ్యువెల్స్ పైదు, షైన్ అండ్ గ్లో వంటి సంస్థలు ఈ ప్రదర్శనలో స్టాళ్లు ఏర్పాటు చేశాయి.

హత్యాక్షేత్రంగా తమిళనాడు : ఈపీఎస్ ధ్వజం

పెరంబూర్, ఆగస్టు 4: డీఎంకే పాలనలో తమిళనాడు హత్యాక్షేత్రంగా మారిం దని అన్నాడీఎంకే ప్రధాన కార్యదర్శి ఎడప్పాడి పళనిస్వామి ధ్వజమెత్తారు. ఈ మేరకు ఆదివారం ఆయన విడుదల చేసిన ప్రకటనలో... రాష్ట్రవ్యాప్తంగా వారం రోజులుగా హత్యాలు వెలుగు చూడడం ఆందోళన కలిగిస్తోందన్నారు. ప్రతిరోజు ఎవరు హత్యకు గురవుతారో అనే లెక్క వేసుకోవాల్సి వస్తోందన్నారు. ఇలాంటి ఘటనలతో ప్రజలు భయాందోళనలు చెందుతున్నారన్నారు. ఇలాంటి పరిస్థితుల్లో భయం లేకుండా ప్రజలు ఉద్యోగాలు, పనులకు వెళ్లే అవకాశముందా? రాష్ట్రానికి పర్యాటకులు ఎలా వస్తారు? పెట్టుబడులు ఎలా వస్తాయి అంటూ ప్రశ్నించారు. అన్నాడీఎంకే ప్రభుత్వం అమలు చేసిన పథకాలకు స్టిక్కర్లు మార్చి అమలు చేస్తూ డీఎంకే ప్రభుత్వం ప్రజలను మభ్యపెడుతోందన్నారు. రాష్ట్రంలో శాంతి భద్రతలు పర్యవేక్షించి, ప్రజలు ప్రశాంతంగా జీవించేలా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఈపీఎస్ డిమాండ్ చేశారు.

గిండి చిల్డ్రన్స్ పార్కు ప్రవేశ రుసుం తగ్గించండి

● బీజేపీ ఎమ్మెల్యే వానతి శ్రీనివాసన్

పెరంబూర్, ఆగస్టు 4: స్థానిక గిండి చిల్డ్రన్స్ పార్కు ప్రవేశ రుసుము తగ్గించా లని బీజేపీ ఎమ్మెల్యే వానతి శ్రీనివాసన్ రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు ఎమ్మెల్యే తన ఎక్స్‌లో... ఆధునికీకరించిన గిండి చిల్డ్రన్స్ పార్కును శని వారం సీఎం ప్రారంభించారని, ఈ పార్కులో 5-12 ఏళ్ల వారికి రూ.10, పెద్దలకు రూ.60 ప్రవేశ రుసుముగా నిర్ణయించారన్నారు. పార్కుకు చిన్నపిల్లలు మాత్రమే రారని, తల్లిదండ్రులు, సభ్యులు అని ఐదుగురు వరకు వస్తుంటారని, ఆ ప్రకారం, ఆ కుటుంబం సుమారు రూ.200 వరకు ఖర్చుచేయాల్సి వస్తుందన్నారు. దీన్ని పరిగణలోకి తీసుకొని ప్రజల సౌకర్యార్థం పిల్లలకు రూ.10 నిర్ణయించినట్లు, పెద్ద లకు రూ.20గా నిర్ణయించేలా చర్యలు చేపట్టాలని ఎమ్మెల్యే కోరారు.

వినాయక మిషన్‌లో జాబ్ మేళా


వీఎంసీసీ జాబ్ మేళాలో పాల్గొన్న నిర్వాహకులు

అడయార్, ఆగస్టు 4: నగరం లోని వినాయక మిషన్ చెన్నై క్యాంపస్ (వీఎం సీసీ) ఆధ్వర్యంలో జాబ్ మేళా శనివారం జరిగింది. జిల్లా ఉపాధి కల్పన, కెరీర్ గైడెన్స్ సహకారంతో నిర్వహించిన మేళాలో సుమారు 500 మంది విద్యార్థులు పాల్గొని లబ్ధిపొందారు. ఈ మేళాలో టాటా స్కై, సదర్లాండ్, అల్‌టెక్, మహేంద్ర లాజిస్టిక్స్, క్యాప్ జెమినీ, ఈక్విటాస్ బ్యాంక్, ఫ్లిప్ కార్ట్ తదితర కంపెనీల ప్రతినిధులు పాల్గొని, తమకు అవసరమైన అభ్యర్థులను ఎంపిక చేసుకున్నాయి. ఈ కార్యక్రమంలో చెన్నై ఉపాధి కల్పన ప్రాంతీయ ఉప సంచాలకుడు ఆర్.దేవేంద్రన్, చీఫ్ నాలెడ్జ్ ఆఫీ సర్ విన్సెంట్ ఆరోగ్యనాథన్, జిల్లా ఉపాధి కల్పన అధికారి పి.రంగనాయకి, టిప్స్ అకాడమి డైరెక్టర్ ఎస్ఎస్ విజయగణేశ్, కెరీర్ గైడెన్స్ ప్రోగ్రాం ప్రిన్సిపాల్ ఈ.సె ల్వకుమార్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా ఆడిపూరం అన్నకూట ఉత్సవం


అన్నకూట ఉత్సవంలో ఊటుకూరు శరత్‌కుమార్, అరవింద్, వీరబొమ్మల జనార్దనరావు

ప్యారీస్, ఆగస్టు 4: స్థానిక షావుకా రుపేట రెడ్డి రామన్ వీధిలోని ఎస్ఆర్ కేసీ మందిరంలో నంబూరు వెంకట సుబ్రమణ్యం శెట్టి ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదివారం ఆడి అమావాస్య, ఆడి పూరం, అన్న కూట మహోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. 1962లో స్థాపించిన ఈ ట్రస్ట్ ఏటా ఆడి శుక్ర వారం ఆడిపూరం సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించడం ఆనవాయితీ. ట్రస్టీలు ఊటుకూరు శరత్‌కుమార్, ఊటుకూరు అరవింద్, వీరబొమ్మల జనార్దన రావు పర్యవేక్షణలో ఆదివారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు వేంకట సుందర హాస పెరుమాళ్, సత్యనారాయణ స్వామి, రమాదేవ తాయారు, ఆంజనేయస్వామి, అన్నపూర్ణేశ్వరి, గరుడాళ్వార్‌కు విశేష పూజలు నిర్వహించారు. ఎంఎంబీఎం సభ్యులు అన్నమయ్య కీర్తనలు శ్రావ్యంగా ఆలపించారు. మహా హారతి అనంతరం భక్తులందరికీ తీర్థ అన్నప్రసాదాలు వినియోగించారు.

14న నీట్ అవకతవకలపై ఎండీఎంకే ధర్నా

ప్యారీస్, ఆగస్టు 4: నీట్ అవకతవకలను ఖండిస్తూ ఈ నెల 14న రాష్ట్రవ్యా ప్తంగా అన్ని జిల్లా కేంద్రాల్లో ధర్నా నిర్వహించనున్నట్లు ఎండీఎంకే ప్రధాన కార్య దర్శి, ఎంపీ వైగో ప్రకటించారు. స్థానిక అన్నానగర్‌లోని విజయశ్రీ మహాల్‌లో ఆదివారం ఉదయం వైగో అధ్యక్షతన ఎండీఎంకే 30వ రాష్ట్రస్థాయి కార్యవర్గ సమావేశం జరిగింది. పార్టీ ఎంపీ దురై వైగో, ఉప ప్రధాన కార్యదర్శులు మల్లి సత్య, సెంజి మణి, ఆడుదురై మురుగన్, డాక్టర్ రెహయ సహా కార్యవర్గ సభ్యు లందరూ పాల్గొన్నారు. ఈ సమావేశంలో ఆమోదించిన తీర్మానాలను వైగో మీడి యాకు వివరించారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇటీవల పార్ల మెంటులో ప్రవేశపెట్టిన బడ్జెట్‌లో తమిళనాడు పేరు లేకపోవడాన్ని ఖండిస్తు న్నట్లు తెలిపారు. నీట్‌లో వరుస అక్రమాలు, అవకతవకలు జరిగినట్లు వెలుగు లోకి వచ్చాయని, అందువల్ల నీట్ రద్దు చేయాలని కోరుతూ తమ పార్టీ తరఫున ఈ నెల 14వ తేది ఉదయం 10 గంటలకు జిల్లా కేంద్రాల్లోని రెవెన్యూ కార్యాల యాల వద్ద ధర్నా నిర్వహించనున్నట్లు వైగో తెలిపారు.

తంగావదీశ్వరర్ ఆలయ విగ్రహాల చోరీ

చెన్నై, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): కాంచీపురం కైలాసనాథర్ ఆలయ సమీపంలో ఉన్న ప్రాచీన తంగావదీశ్వరర్ ఆలయంలో చోరీ జరిగింది. శనివారం రాత్రి పూజాది కార్యక్రమాల అనంతరం అధికారులు ఆలయ తలుపులు మూసివేసి వెళ్లారు. ఆదివారం ఉదయం అర్చకులు ఆలయానికి వెళ్లగా, చెక్క తలుపుల తాళం పగులగొట్టబడి వుంది. ఆలయంలో ఉండాల్సిన ఒకటిన్నర అడుగు శివపా ర్వతుల ప్రాచీన విగ్రహాలు మాయమయ్యాయి. అంతేగాక ఆలయంలో వుండా ల్సిన 20 కిలోల బరువైన సత్తు బిందె, ఇతర సామగ్రి కూడా చోరీ అయ్యాయి. గర్భగుడి ముందున్న హుండీని కూడా పగులగొట్టి, అందులోని నగదును చోరీ చేశారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

మినీలారీని ఢీకొన్న లగేజీ వ్యాన్

12మంది రాష్ట్రవాసులకు గాయాలు, ఒకరి మృతి


ఢీకొన్న వాహనాలు - నగరి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న క్షతగాత్రులు

నాగలాపురం, ఆగస్టు 4: ఆంధ్రరాష్ట్రం తిరుపతి జిల్లా నాగలాపురం మండలం తిరుపతి - చెన్నై జాతీయ రహదారిపై మలిమేలు కండిగ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో 12 మంది రాష్ట్రవాసులు గాయపడ్డారు. పోలీసులు తెలిపిన వివరాల మేరకు... తిరువళ్లూరు జిల్లా పళ్లిపట్టు సమీపంలోని అమ్మయార్ కుప్పానికి చెందిన కొంతమంది లగేజీ వాహనంలో పెరియపాళెంలో ఉన్న అమ్మవారి ఆలయాన్ని దర్శించుకున్నారు. తిరుగు ప్రయాణంలో మలిమేలు కండ్రిగ వద్ద రోడ్డు పక్కన ఆగివున్న మినీ లారీని ఢీకొంది. ఈ ప్రమాదంలో వ్యాన్‌లో ప్రయాణిస్తున్న 12మందికి తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం అందుకున్న నాగలాపురం పోలీసులు ఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రులను 108 అంబులెన్స్‌ల్లో నగరి ఏరియా ఆస్పత్రికి తరలించారు. తీవ్రంగా గాయపడిన భీమారెడ్డి (60) చికిత్స పొందుతూ మృతి చెందాడు. మరో ఇద్దరిని మెరుగైన చికిత్స కోసం తిరుపతి రుయాకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

టీవీ చూడడంలో సోదరుల మధ్య వివాదం

● తమ్ముడి ఆత్మహత్య

పెరంబూర్, ఆగస్టు 4: తిరువళ్లూర్ సమీపంలో టీవీ చూసే వ్యవహారంపై సోదరుల మధ్య వివాదం చెలరేగి, తమ్ముడు ఆత్మహత్యకు పాల్పడ్డాడు. కడంబత్తూర్ పంచాయతీ యూనియన్ కావాంగొళత్తూర్‌కు చెందిన సెంధి ల్‌కు యువన్ శంకర్ (16), మణిరత్నం (14) అనే కుమారులున్నారు. వీరు ఓ ప్రైవేటు పాఠశాలలో ప్లస్ టూ, 9వ తరగతి చదువుతున్నారు. వీరిద్దరూ శుక్రవారం సాయంత్రం పాఠశాల నుంచి ఇంటికి వచ్చారు. పనులకు వెళ్లిన తల్లిదండ్రులు రాత్రికి ఇంటికి చేరుకుంటారు. ఇంట్లో సోదరులిద్దరూ టీవీ చూస్తూ ఛానల్ మార్చుకొనే విషయంలో గొడవపడ్డారు. దీంతో, ఆగ్రహం చెందిన యువన్ శంకర్ టీవీ రిమోట్ కింద విసిరికొట్టి తమ్ముడు మణిరత్నం తిట్టి బయటకు వెళ్లిపోయాడు. అదే కోపంతో మణిరత్నం ఇంటి సమీపంలోని చెట్టుకు ఉరేసుకున్నాడు. ఈ ఘటనపై కడంబత్తూర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

ఉత్తర చెన్నై బీజేపీ అధ్యక్షుడి అరెస్ట్

పెరంబూర్, ఆగస్టు 4: ముఖ్యమంత్రి పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగిం చేలా మాట్లాడారనే ఫిర్యాదుతో ఉత్తర చెన్నై బీజేపీ అధ్యక్షుడిని పోలీసులు అరెస్ట్ చేశారు. కొళత్తూర్ నియోజకవర్గ పరిధిలోని పెరవళ్లూర్‌లో శుక్ర వారం బీజేపీ ఆధ్వర్యంలో కేంద్ర బడ్జెట్‌పై ప్రజలకు అవగాహన కల్పించేలా సభ ఏర్పాటు చేశారు. ముఖ్య అతిథిగా ఆ పార్టీ సీనియర్ నేత హెచ్.రాజా పాల్గొన్నారు. ఈ సభలో ఉత్తర చెన్నై దక్షిణ జిల్లా అధ్యక్షుడు కపిలన్ మాట్లా డుతూ.... ముఖ్యమంత్రి స్టాలిన్ పరువు ప్రతిష్ఠలకు భంగం కలిగించేలా ప్రసంగించినట్లు సమాచారం. ఈ వ్యవహారంపై డీఎంకే నేత జగదీశన్ ఫిర్యా దుతో, పెరవళ్లూర్ ఇన్‌స్పెక్టర్ సెంథిల్‌కుమార్ నేతృత్వంలో పోలీసులు ఆది వారం ఉదయం వ్యాసర్పాడి వ్యాసర్ నగర్ 7వ వీధిలో ఉన్న ఇంటికి వెళ్లి కపి లన్‌ను అరెస్ట్ చేశారు.

అన్నామలై ఖండన...: ఉత్తర చెన్నై దక్షిణ జిల్లా అధ్యక్షుడు కపిలన్ అరెస్ట్‌ను బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు అన్నామలై ఒక ప్రకటనలో ఖండించారు. రాష్ట్రంలో నిరంకుశ పాలన సాగుతోందన్నారు. ప్రభుత్వ తీరును ఎండగడుతున్న ప్రతి పక్షాలను బెదిరించేలా రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరిస్తోందని మండిపడ్డారు.

బ్యాంక్ దోపిడీకి యత్నించిన వ్యక్తి అరెస్ట్

ప్యారీస్, ఆగస్టు 4: స్థానిక వడపళని ఆర్కాడు రోడ్డులో ఉన్న పంజాబ్ నేషనల్ బ్యాంక్‌లో దోపిడీకి యత్నించిన వ్యక్తిని పోలీసులు అరెస్ట్ చేశారు. ఈ నెల 2వ తేది తెల్లవారుజామున 4 గంటల ప్రాంతంలో ఓ వ్యక్తి బ్యాంక్ షట్టర్‌ను ఇనుప రాడ్‌తో పగులగొడుతుండగా, ఆ సమయంలో అటుగా పెట్రోలింగ్‌కు వెళ్లిన పోలీసులు అతన్ని అదుపులోకి తీసుకుని విచారించారు. అతను మానసిక రుగ్మతతో బాధపడుతున్నట్లు నటించాడు. దీంతో అతన్ని పోలీస్‌స్టేషన్‌కు తీసుకెళ్లి విచారించగా... కొరుక్కుపేటకు చెందిన సెంథిల్‌కు మార్ (45) అని తెలిసింది. నిందితుడిని కోర్టులో హాజరుపరచిన అనంతరం పుళల్ జైలుకు రిమాండ్‌కు తరలించారు.

ఆమ్‌స్ట్రాంగ్ కుటుంబానికి పోలీసు భద్రత

ప్యారీస్, ఆగస్టు 4: బాంబు దాడితో కుటుంబాన్ని హత్య చేస్తామని వచ్చిన బెదిరింపు లేఖతో బీఎస్పీ రాష్ట్ర అధ్యక్షుడు ఆమ్‌స్ట్రాంగ్ కుటుంబానికి పోలీసు భద్రతను రాష్ట్రప్రభుత్వం కల్పించింది. గత నెల 5వ తేది స్థానిక పెరంబూ ర్‌లో ఆమ్‌స్ట్రాంగ్‌ను దారుణంగా హత్యచేసిన కేసులో సుమారు 21 మందిని అరెస్ట్ చేశారు. వీరిలో హత్యకు కీలక పాత్ర పోషించిన ప్రముఖ రౌడీ తిరు వేంగడంను పోలీసులు ఎన్‌కౌంటర్‌లో మట్టుబెట్టారు. ఈ కేసు విచారణ పోలీసులు వేగవంతం చేసిన నేపథ్యంలో, రెండు రోజుల క్రితం పెరంబూర్ వేణుగోపాలస్వామి ఆలయ వీధిలో ఉన్న బీఎస్పీ కార్యాలయానికి పోస్టల్‌లో ఓ లేఖ వచ్చింది. అందులో... ఆమ్‌స్ట్రాంగ్ భార్య, కుమార్తె, అన్న, వదినలను బాంబులతో హత్యచేస్తామని బెదిరించినట్లు ఉంది. ఈ లేఖను ఆమ్‌స్ట్రాంగ్ సహాయకుడు సెల్వం... సెంబియం పోలీస్‌స్టేషన్‌లో అప్పగించి ఫిర్యాదు చేశాడు. దీంతో అయనావరం ప్రాంతంలోని ఓ అపార్ట్‌మెంట్‌లో నివసిస్తున్న ఆమ్‌స్ట్రాంగ్ ఇంటికి సాయుధ పోలీసు భద్రత ఏర్పాటైంది.

సెల్‌ఫోన్ దుకాణ యజమానిపై హత్యాయత్నం

● రూ.50 లక్షల దోపిడీ

చెన్నై,ఆగస్టు4(ఆంధ్రజ్యోతి):సెవెన్‌హిల్స్ అన్నామొదలి వీధికి చెందిన నవా జ్‌ఖాన్ (65)పై ప్యారీస్‌లోని లింగిశెట్టివీధి వద్ద హత్యాయత్నం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. నవాజ్‌ఖాన్‌కు మన్నడిలోని ఈవెనింగ్ బజారులో సెల్‌ఫోన్ దుకాణం ఉంది. అతను శనివారం రాత్రి దుకాణం మూసివేసి, రూ.50 లక్షలతో మోటారుసైకిల్‌పై ఇంటికి బయలుదే రాడు. లింగిశెట్టివీధిలో వెళ్తుండగా.. రెండు మోటరు సైకిళ్లపై వచ్చిన ఆరు గురు దుండగులు నవాజ్‌ఖాన్‌ను అడ్డగించారు. ఆయన వద్ద వున్న డబ్బుల సంచిని గుంజుకునేందుకు ప్రయత్నించారు. నవాజ్‌ఖాన్ ప్రతిఘటించగా కత్తులతో దాడి చేశారు. అనంతరం సంచితో పారిపోయారు. ఈ ఘటనలో నవాజ్‌ఖాన్ తలకు, చేతులకు గాయాలయ్యాయి. స్థానికులు అతనిని స్టాన్లీ ఆసుపత్రికి తరలించి, చికిత్స అందించారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న పోలీసులు.. చుట్టుపక్కలున్న సీసీ కెమెరాల ఫుటేజీలను పరిశీలిస్తున్నారు.

విద్యుత్ బిల్లు పేరుతో రూ.4 లక్షల మోసం

చెన్నై,ఆగస్టు4(ఆంధ్రజ్యోతి):విద్యుత్ బిల్లు చెల్లించాలంటూ మొబైల్ ఫోన్‌కు లింకు పంపించిన అగంతకుడు.. దాని ద్వారా సుమారు రూ.4 లక్షలు మోసం చేశాడు. అంతేగాక ఇదే తరహాలో పలువురు మహిళలకు ఫోన్ చేసిన అగం తకులు నగదును కాజేశారు. స్థానిక రామాపురం ప్రాంతానికి చెందిన సాఫ్ట్ వేర్ ఇంజనీర్ సత్యశీలకు ఫోన్ చేసిన అగంతకుడు.. తనను విద్యుత్‌శాఖ ఉద్యోగిగా పరిచయం చేసుకున్నాడు. ఇంటికి సరిగ్గా బిల్లు కట్టనందున విద్యు త్ కనెక్షన్ తీసేస్తున్నట్లు హెచ్చరించాడు. తక్షణమే ఆ మొత్తాన్ని తాను పంపించే లింకులో చెల్లించాలని, అప్పుడే విద్యుత్ కనెక్షన్ కొనసాగిస్తామని చెప్పి, సత్యశీల మొబైల్‌కు ఓ లింకు పంపించాడు. అందులో తన బ్యాంకు వివరాలు నమోదు చేసిన శీల రూ.500 మొత్తాన్ని చెల్లించింది. కానీ రూ.1.9 లక్షల చొప్పున మూడుమార్లు ఆమె బ్యాంకు నుంచి చెల్లించినట్లు కొద్దిసేపటి తరువాత మెసేజ్ వచ్చింది. ఏం జరిగిందో గ్రహించిన ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. అదేవిధంగా అదే ప్రాంతానికి చెందిన జమునా రాణి క్రెడి ట్‌కార్డుకి రివార్డు వచ్చింటూ ఫోన్ చేసిన వ్యక్తి రూ.70 వేలు కాజేశాడు. ఇలా అదే ప్రాంతానికి చెందిన ఐదుగురు మహిళల వద్ద కూడా ఆగంతకులు డబ్బులు కాజేసినట్లు పోలీసులు తెలిపారు. దీనిపై కేసు నమోదు చేసుకున్న సైబర్ క్రైం పోలీసులు.. తీవ్ర దర్యాప్తు జరుపుతున్నారు.

రాష్ట్రంలో శాంతి భద్రతలు క్షీణించాయి

● నామ్ తమిళర్ పార్టీ ఆర్గనైజర్ సీమాన్

ప్యారీస్, ఆగస్టు 4: రాష్ట్రంలో శాంతి భద్రతలు పూర్తిగా క్షీణించాయని, పోలీసు బాస్‌ల సమక్షంలోనే ప్రతిరోజు నేరాలు జరుగుతున్నాయని నామ్ తమిళర్ పార్టీ ఆర్గనైజర్ సీమాన్ ఆరోపించారు. రాష్ట్రంలో శాంతి భద్రతల సమస్య, విద్యుత్ ఛార్జీల పెంపును ఖండిస్తూ స్థానిక నుంగంబాక్కం వళ్లువర్ కోట్టం సమీపంలో ఆదివారం ఉదయం సీమాన్ అధ్యక్షతన నిర్వహించిన ధర్నాలో ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. ధర్నా సందర్భంగా సీమాన్ మాట్లాడుతూ... రాష్ట్రంలో అధికారంలో ఉన్న డీఎంకే ప్రభుత్వ నిర్లక్ష్యవైఖరి వల్ల ప్రతిరోజు ఏదో ఒక ప్రాంతంలో హత్యలు, హత్యా యత్నాలు జరుగుతున్నాయని, ముఖ్యంగా రాజకీయ పార్టీల నేతలకు రక్షణ కరువైందని సీమాన్ ఆరోపించారు.

భవానీ సాగర్‌కు పెరిగిన ఇన్‌ఫ్లో

పర్యాటకుల స్నానాలకు నిషేధం


జలపాతం వద్ద ఏర్పాటైన పోలీసు భద్రత

ఐసిఎఫ్, ఆగస్టు 4: భవానీ సాగర్‌కు ఇన్‌ఫ్లో పెరగడంతో పర్యాటకులకు అధికారులు నిషేధం విధించారు. ఈరోడ్ జిల్లా గోపిశెట్టిపాళయం సమీపంలో ఉన్న కొడివేరి డ్యాం భవాని నదికి అడ్డుగా 700 ఏళ్ల క్రితం నిర్మించారు. సుమారు 15 అడుగుల ఎత్తు నుంచి 300 మీటర్ల పొడ వున జలపాతంలాగా నీరు ప్రవహిస్తుంది. ఈ నీటిలో స్నానం చేసేందుకు చుట్టుపక్కల ప్రాంతాలకు చెందిన వారు, పర్యాటకులు ఆసక్తి చూపుతుం టారు. మహిళలు, పిల్లలు సైతం స్నానం చేసేందుకు అనుకూలంగా ఉండ డంతో సెలవు రోజులు, పండుగ దినాల్లో వేలాది మంది ఈ ప్రాంతానికి వస్తుంటారు. నీలగిరి జిల్లాలో కురుస్తున్న భారీవర్షాలతో భవానీసాగర్‌లో ఇన్‌ఫ్లో పెరగడంతో కొడివేరి జలపాతంలో స్నానాలను నిషేధించారు.


చెన్నై, ఎగ్మూర్‌లోని తల్లి పిల్లల సంక్షేమ ఆసుపత్రిలో రూ.5.89 కోట్లతో నిర్మిస్తున్న వసతి గృహాల నిర్మాణాలు పరిశీలిస్తున్న ఆరోగ్య శాఖ మంత్రి ఎం.సుబ్రమణ్యం, ఎగ్మూర్ ఎమ్మెల్యే పరంధామన్ తదితరులు

సమస్యలను మీడియా ముందు వెల్లడించొద్దు

● దర్శకుడు పేరరసు ● 9న రిలీజ్

ఒక అసోసియేషన్‌లో ఏదైనా సమస్య తలెత్తితే దాన్ని మీడియా ముందు మాట్లాడొద్దని ప్రముఖ దర్శకుడు, తమిళ సినీ దర్శకుల సంఘం ప్రధాన కార్యదర్శి పేరరసు హితవు పలికారు. అరమ్ ప్రొడక్షన్స్ పతాకంపై పి.రామలింగం నిర్మాణ సారథ్యంలో శివం దర్శకత్వంలో కొత్త నటీనటులతో కమర్షియల్ థ్రిల్లర్ హర్రర్ మూవీ 'పి2 : ఇరువర్' రూపొందించారు. ఈ నెల 9వ తేదీన విడుదల చేయనున్నారు. శనివారం ఆడియో, ట్రైలర్‌ను ఆవిష్కరించారు. ఈ వేడుకకు నటులు రాజసింహన్, సంపత్ రామ్, నటి అస్మిత, నృత్య దర్శకుడు జానీ మాస్టర్, నటుడు భగత్ విక్రాంత్, దర్శకుడు శరవణన్ సుబ్బయ్య, సినీ గేయ రచయిత స్నేహనన్, దర్శకులు ఎస్ఆర్ ప్రభాకరన్, పేరరసు, సీనియర్ నిర్మాత, నటుడు కె.రాజన్, నిర్మాత రామలింగం, దర్శకుడు శివం తదితరులు హాజరయ్యారు. సంగీత దర్శకుడు దేవా మాట్లాడుతూ... 'ఇప్పటివరకు ఎన్నో చిత్రాలకు సంగీతం సమకూర్చా. కానీ, హర్రర్ చిత్రానికి సంగీతం అందించ లేదు. ఆ లోటు ఈ సినిమాతో తీరింది. ఈ అవకాశం ఇచ్చిన నిర్మాత రామలింగానికి ధన్యవాదాలు' అని అన్నారు. దర్శకుడు శివం మాట్లాడుతూ, 'ఒక మంచి చిత్రాన్ని పూర్తి అంకిత భావంతో రూపొందించాం. ప్రతి ఒక్కరి మద్దతును కోరుతున్నాం' అన్నారు. నిర్మాత రామలింగం మాట్లాడుతూ... 'ఇది నా తొలి సినిమా. ఫ్రెండ్‌షిప్ కారణంగా సినిమా నిర్మించే అవకాశం వచ్చింది. ప్రాజెక్టులో దేవా చేరిన తర్వాత ఎంతో బలం వచ్చినట్లైంది. ఇందులో నటించిన ప్రతి ఒక్కరూ చక్కటి సహకారం అందించారు' అన్నారు. అతిథిగా పాల్గొన్న దర్శకుడు పేరరసు మాట్లాడుతూ, 'చిన్నా పెద్దా అనే తేడా లేకుండా ప్రతి ఒక్కరినీ దేవా గౌరవిస్తారు. ఇప్పటి అజిత్, విజయ్‌లను స్టార్ హీరోలుగా తయారు చేసింది ఆయనే. నిర్మాతలు సమ్మె అంటే సాధారణ విషయం కాదు. ఒక పరిశ్రమకు చెందిన యజమానులు సమ్మెకు దిగితే, ఆ శాఖ ఎన్ని సమస్యలను ఎదుర్కొంటుందనే విషయాన్ని అర్థం చేసుకోవాలి. బడా కంపెనీలు సినిమాలు ఎందుకు తీయడం లేదు. తమతో సినిమాలు నిర్మించే నిర్మాతలు బాగుండాలని నటీనటులు కోరుకోవాలి. ఒక సినిమాకు పనిచేసే ప్రతి ఒక్కరూ అలా ఆకాంక్షిస్తే చిత్రపరిశ్రమ బాగుంటుంది. అసోసియేషన్‌లో సమస్యలు ఉంటే మీడియాతో మాట్లాడొద్దు. సామరస్యపూర్వకంగా పరిష్కరించుకోవాలి' అని హితవు పలికారు.


ఆడియో రిలీజ్ దృశ్యం

అలరిస్తున్న 'స్పార్క్'

● విజయ్ 'ది గోట్' మూవీ థర్డ్ సింగిల్

విజయ్ హీరోగా వెంకట్ ప్రభు దర్శకత్వంలో రూపొందుతున్న 'ది గోట్' (ది గ్రేటెస్ట్ ఆఫ్ ఆల్ టైం) మూవీ నుంచి థర్డ్ సింగిల్ లిరికల్ సాంగ్‌ను శనివారం విడుదల చేయగా, ఈ పాట విజయ్ ఫ్యాన్స్‌తోపాటూ సాధారణ సినీ అభిమానులను అమితంగా అలరిస్తోంది. 'స్పార్క్' అంటూ సాగే ఈ పాటకు సాహిత్యాన్ని సీనియర్ దర్శక నటుడు, సంగీత దర్శకుడు గంగై అమరన్ అందించగా, యువన్ శంకర్‌రాజా సంగీతం సమకూర్చారు. గాయని విరుషా బాలుతో కలిసి యువన్ శంకర్‌రాజా ఆలపించారు. ఈ పాట బ్యాక్‌గ్రౌండ్‌లో ప్లే అవుతున్న బీట్ కట్టిపడేస్తోంది. పాటలో అక్కడక్కడా ఆంగ్ల పదాలను వాడారు. సంగీతం ఓ రకమైన వైబ్‌ను ఇస్తోంది. నేపథ్యగానం పాటకు మరింత బలాన్ని చేకూర్చుతోంది. ఈ లిరికల్ సాంగ్‌లో ఒక చోట మాత్రమే విజయ్ డ్యాన్స్ చేయగా, మిగతా భాగంలో యానిమేషన్ బొమ్మలతో చిత్రీకరించారు. కాగా, విజయ్ హీరోగా నటిస్తున్న 68వ చిత్రం ఇది. ప్రముఖ నిర్మాణ సంస్థ ఏజీఎస్ భారీ బడ్జెట్‌తో నిర్మిస్తుండగా, ఇందులో విజయ్ ద్విపాత్రాభినయం చేస్తున్నారు. గత యేడాది అక్టోబరులో చెన్నైలో జరిగిన పూజా కార్యక్రమంతో ఈ సినిమా సెట్స్ పైకి వెళ్లింది. హీరోయిన్‌గా మీనాక్షి చౌదరి నటించగా, ఇతర పాత్రల్లో ప్రశాంత్, మోహన్, ప్రభుదేవా, స్నేహ, లైలా, జయరాం తదితర ప్రముఖ నటీనటులు నటించారు. ప్రస్తుతం చివరి దశ చిత్రీకరణ పనులు జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని సెప్టెంబరు 5న విడుదల చేయనున్నారు.


'ది గోట్'లో విజయ్, మీనాక్షి చౌదరి

వయనాడ్ బాధితులను ఆదుకుందాం

చిత్రజ్యోతి

● హీరో ప్రశాంత్ పిలుపు

ప్రకృతి ప్రకోపానికి గురైన వయనాడ్ బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని హీరో ప్రశాంత్ పిలుపునిచ్చారు. ప్రశాంత్ హీరోగా నటించిన 'అంధగన్' చిత్రం ఈనెల 9న విడుదలకానుంది. ఈ సినిమా ప్రమోషన్ కార్యక్రమాల్లో భాగంగా, కోయంబత్తూరులో ఆయన హీరోయిన్ ప్రియాఆనంద్, నటి సిమ్రాన్‌తో కలిసి మీడియాతో మాట్లాడుతూ... 'వయనాడ్‌లో కొండచరియలు విరిగిపడడంతో ఆప్తులను, ఆస్తులను కోల్పోయిన బాధితులను ఆదుకునేందుకు, సహాయక చర్యలు యుద్ధప్రాతిపదిక చేపట్టేందుకు అందరూ ముందుకు రావాలి. 'అంధగన్' రీమేక్ కాదని, రీమేడ్ అన్నారు. 110 శాతం తమిళంలో చూసిన అనుభూతి కలుగుతుంది. ఈనెల 9న దాదాపు 400 స్క్రీన్లలో విడుదల చేసేందుకు సన్నాహాలు చేస్తున్నాం. గత యేడాదిగా హెల్మెట్ ధరించండి అంటూ విస్తృతంగా ప్రచారం చేస్తున్నా. ఇపుడు హెల్మెట్ ధరించనందుకు ట్రాఫిక్ పోలీసులు నాకే ఫైన్ వేశారు. హెల్మెట్ ధరించాలన్న నా అవగాహన కార్యక్రమానికి మంచి ప్రచారం లభించినట్లైంది' అని పేర్కొన్నారు.


ప్రియా ఆనంద్, ప్రశాంత్, సిమ్రాన్

అజిత్ కుమార్ 32 యేళ్ల సినీ ప్రయాణం


'గుడ్ బ్యాడ్ అగ్లీ'లో అజిత్

అగ్రహీరో అజిత్ కుమార్ సినీ రంగ ప్రవేశం చేసి 32 యేళ్లు పూర్తి చేసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన నటిస్తున్న 'గుడ్ బ్యాడ్ అగ్లీ' చిత్ర బృందం ప్రత్యేక పోస్టర్‌ను రిలీజ్ చేసింది. 32 వసంతాల అజిత్ సినీ ప్రయాణం పేరుతో దీన్ని రూపొందించారు. అందులో '32 యేళ్ల ధైర్యం, క్రమశిక్షణ, గౌరవం.. మరి కొన్నేళ్లు ఇదేవిధంగా కొనసాగాలని కోరుకుంటున్నాం' అని పేర్కొంది. కాగా, ఈ చిత్రానికి 'మార్క్ ఆంటోనీ' ఫేం అధిక్ రవిచంద్రన్ దర్శకుడు. ఇందులో హీరో త్రిపాత్రాభినయం చేస్తున్నారు. ఇప్పటివరకు వెండితెరపై చూడని పాత్ర కూడా ఉంది. అదేవిధంగా మగిళ్ తిరుమేని దర్శకత్వంలో 'విడాముయర్చి' చిత్రం తెరకెక్కుతున్న విషయం తెల్సిందే. ఈ సినిమా ఈ యేడాది దీపావళికి విడుదలకానుంది.

కంచర్ల ఉపేంద్ర హీరోగా 'విక్రమ్ కే దాస్'

చెన్నైలో ప్రారంభమైన షూటింగ్

ఎస్ఎస్ఎల్ఎస్ క్రియేషన్స్ పతాకంపై కంచర్ల ఉపేంద్ర హీరోగా రూపొందుతున్న చిత్రం 'విక్రమ్ కే దాస్'. ఈ సినిమా ప్రారంభోత్సవం చెన్నైలో జరిగింది. ప్రముఖ దర్శకుడు గౌతం వాసుదేవ్ మీనన్ వద్ద అసిస్టెంట్‌గా పని చేసిన బాలు పొలిచర్ల దర్శకత్వం వహిస్తున్నారు. సీర్గాళి సిర్పి అందించిన సాహిత్యానికి పృథ్వీ స్వరకల్పన చేశారు. ఎడిటింగ్ గ్రేసన్, కెమెరా విజయ్ జే ఆనంద్. తమిళ, తెలుగు భాషల్లో ఏకకాలంలో నిర్మిస్తున్న ఈ సినిమా షూటింగ్ త్వరలోనే ప్రారంభించనున్నట్టు నిర్మాత కంచర్ల అచ్యుత రావు, సహ నిర్మాతలు కంచర్ల సుబ్బలక్ష్మి, కంచర్ల సునీత పేర్కొన్నారు. కాగా, సినీ చరిత్రలో 'విక్రమాదిత్య'తో ప్రారంభమై 'విక్రమ్', 'విక్రమ్ వేద' వంటి చిత్రాలకు ప్రత్యేక గుర్తింపు ఉంది. పైగా ఈ చిత్రాలన్నీ ఘన విజయాన్ని సాధించాయి. ఆ వరుసలో నిలవాలన్న లక్ష్యంతో 'విక్రమ్ కే దాస్' పేరుతో నిర్మిస్తున్నామని, ఇది తమ సంస్థకు ఎనిమిదో చిత్రమని నిర్మాతలు తెలిపారు.


'విక్రమ్ కే దాస్'లో కంచర్ల ఉపేంద్ర

పైకార బోట్ హౌస్‌కు పర్యాటకుల అనుమతి



పెరంబూర్, ఆగస్టు 4: ఊటీలో నాలుగు నెలలుగా మూసివేసిన పైకార బోట్ హౌస్‌కు ఆదివారం నుంచి పర్యాటకులను అనుమతించారు. ఊటీ - గూడలూరు రోడ్డు నుంచి 22 కి.మీ దూరంలోని అడవి మధ్యలో పైకార నది ఉంది. ఈ నది నీటితో జల విద్యుదుత్పత్తి కూడా జరుగుతోంది. ఈ నది నుంచి 100 గ్రామాలకు తాగునీరు అందిస్తున్నారు. కొండలు, అడవి మధ్యలో ఉన్న ఈ నదిలో బోట్ సవారీ నడిపేందుకు పర్యాటకాభివృద్ధి శాఖ చర్యలు చేపట్టింది. ఊటీకి వచ్చే పర్యాటకులు తప్పనిసరిగా పైకార నదికి వెళ్లి బోటింగ్ చేస్తుంటారు. ఈ నేపథ్యంలో, పైకార నదికి వెళ్లే రోడ్డు అధ్వానంగా తయారుకావడంతో, రూ.3 కోట్ల వ్యయంతో రోడ్డు నిర్మాణాన్ని గత ఏప్రిల్‌లో ప్రారంభించారు. దీంతో, పైకార బోట్ హౌస్‌కు పర్యాటకులను అనుమతించలేదు. రోడ్డు నిర్మాణపనులు గత జూన్ నెలలో ముగిసినా, భారీ వర్షాలు, ఈదురు గాలుల కారణంగా బోట్ హౌస్ ప్రారంభం కాలేదు. ఈ నేపథ్యంలో, వాతావరణం అనుకూలించడంతో ఆదివారం నుంచి బోట్ హౌస్‌కు పర్యాటకులను అనుమతించారు.

● ఆడి అమావాస్య ఎఫెక్ట్

కిలో మల్లెలు రూ.1,800



పెరంబూర్, ఆగస్టు 4: ఆడి అమావాస్య సందర్భంగా మల్లెలు సహా పలు రకాల పూల ధరలు పెరిగాయి. కోయంబత్తూర్ జిల్లా పొల్లాచ్చి పూలమార్కెట్‌కు పరిసర గ్రామాలు, ఉడుమలై, నీలకోట, కరూర్, పళని, దిండుగల్, ఒట్టాన్‌సత్రం, నామక్కల్, మదురై, తేని సహా పలు ప్రాంతాల నుంచి పూలు వస్తుంటాయి. స్థానికులతో పాటు కేరళ నుంచి వ్యాపారులు వచ్చి పూలు కొనుగోలు చేస్తుంటారు. జూన్ ప్రారంభంలో ఎండ తీవ్రత కారణంగా దిగుబడులు తగ్గడంతో పూల ధరలు పెరిగాయి. అనంతరం నైరుతి రుతుపవన వర్షాలతో పూల ధరలు తగ్గాయి. కొద్దిరోజుల క్రితం మల్లెలు, ముల్లై తదితర పూలు కిలో రూ.400 నుంచి రూ.500 వరకు విక్రయమయ్యాయి. గత మూడు రోజులుగా ఆడి మూడో శుక్రవారం, ఆడి పెరుక్కు, ఆడి అమావాస్య విశేష దినాలు రావడంతో పూల ధర ఒక్కసారిగా పెరిగింది. ఆదివారం కిలో మల్లెలు రూ.1,800 పలికింది. ఇక, ముల్లై రూ.1,000, జాజిమల్లెలు రూ.800, సంపంగి రూ.300, చిల్లీ రోజ్ రూ.250, ఆరలి రూ.200తో పాటు అన్ని రకాల పూల ధరలు పెరిగాయి.

ఉత్సవాలకు ముస్తాబవుతున్న వేలాంకన్ని ఆలయం


ఆలయానికి రంగులు వేస్తున్న దృశ్యం

పెరంబూర్, ఆగస్టు 4: వేలాంకన్ని ఆరోగ్యమాత ఆలయం వార్షికోత్సవాలకు ముస్తాబవుతోంది. నాగపట్టినం సమీపంలోని వేలాంకన్ని ఆరోగ్యమాత ఆలయ ఉత్సవాలు ఈనెల 29న ప్రారంభమై సెప్టెంబరు 1వ తేది వరకు జరగనున్నాయి. ఈ వేడుకలకు దేశ, విదేశాలకు చెందిన లక్షలాది మంది భక్తులు హాజరవుతుంటారు. వేడుకలను పురస్కరించుకుని ఆలయం, పరిసర ప్రాంతాల్లోని ఆలయాలకు రంగులు వేసే పనులు ముమ్మరంగా సాగుతున్నాయి. అలాగే, భక్తుల కోసం బస, తాగునీరు, టాయిలెట్, స్నానాల గదులు తదితర వసతులు కల్పించే పనులను ఆలయ నిర్వాహకులు చేపట్టారు. వేడుకల రోజుల్లో చర్చి ఎగువ, దిగువ ఆలయాలు, కాన్సిలేషన్ చర్చిలో ప్రతిరోజు తమిళం, తెలుగు, మలయాళం, కన్నడ, మరాఠీ, కొంకణి, హిందీ, ఆంగ్లంలో ప్రార్థనలు జరగనున్నాయి.


డాగ్ షోలో వివిధ జాతుల శునకాలు







ఆకట్టుకున్న 'డాగ్ షో'




పెరంబూర్, ఆగస్టు 4: దిండుగల్ జిల్లా కొడైకెనాల్‌లో నిర్వహించిన డాగ్ షో పర్యాటకులను విశేషంగా ఆకట్టుకుంది. ది కొడైకెనాల్ కెన్నెల్ అసోసియేషన్, ది మెడ్రాస్ కెన్నెల్ క్లబ్, ది సేలం ఆక్మే కెన్నెల్ క్లబ్‌ల సంయుక్తంగా నిర్వహించిన ఈ ప్రదర్శన శని, ఆదివారాల్లో జరిగింది. ఈ ప్రదర్శనలో దేశవ్యాప్తంగా 424 శునకాలు పాల్గొన్నాయి. బాక్సర్, డాబర్‌మాన్, గ్రేటన్, జర్మన్ షెపర్డ్, ఆస్ట్రేలియన్ బుల్ డాగ్, పగ్, డాషండ్, బీగల్, ఆఫ్ఘన్ కౌంట్, టాయ్ పామేరియన్, గోల్డెన్ రిట్రీవర్, చిజు, చిప్పిప్పరై, రాజపాళయం, హస్కీతో పాటు 60 జాతులకు చెందిన శునకాలు ప్రదర్శనలో పాల్గొన్నాయి. జాతుల ఆధారంగా 6 విభాగాలుగా ఎంపిక చేశారు. శునకాల సంరక్షణ, క్రమశిక్షణ, విధేయత ఆధారంగా బహుమతులు అందజేశారు. శని, ఆదివారాలు సెలవు దినాలు కావడంతో కొడైకెనాల్‌కు వచ్చిన పర్యాటకులు ఈ ప్రదర్శన మరింత ఆనందాన్ని ఇచ్చింది. దేశ, విదేశీ నిపుణులు న్యాయనిర్ణేతలుగా వ్యవహరించారు. ఈ ప్రదర్శనలో చెన్నైకి చెందిన 'చుర్రో' శునకం 'బెస్ట్ డాగ్'గా ఎంపికై ట్రోఫీ గెలుచుకుంది.

ఆకట్టుకుంటున్న చెక్క ఇల్లు

పెరంబూర్, ఆగస్టు 4: తెన్‌కాశి జిల్లా ఆలవకుర్చి సమీపం పరంబు గ్రామానికి చెందిన రైతు శివసుబ్రమణ్యన్‌కు ప్రకృతి, సహజ ఉత్పత్తులంటే మక్కువ. గ్రామంలో తనకు సొంతమైన స్థలంలో ఇల్లు నిర్మించాలనుకున్నాడు. ఆ ప్రకారం, ఇంటిని సిమెంటుకు బదులుగా చెక్క పలకలతో నిర్మాణానికి సిద్ధమయ్యాడు. ఈ విషయాన్ని చెక్క పని చేసే తన స్నేహితుడు సోమసుందర్‌కు తెలిపాడు. చెక్కలతో ఇళ్లు నిర్మించడం అధిక వ్యయంతో కూడుకున్నదని స్నేహితుడు వారించినా, శివసుబ్రమణ్యన్ మాత్రం ఆ తరహా ఇంటి నిర్మాణం చేపట్టాలని కోరాడు. దీంతో, గత 2021లో ఇంటి నిర్మాణం ప్రారంభమైంది. భద్రతా కారణాలతో పునాది మాత్రం రాళ్లు, సిమెంటు, ఇసుక మిశ్రమంతో నిర్మించారు. పునాది పైన నాలుగు వైపులా చెక్క పలకలు, పైకప్పు కూడా చెక్క పలకలతో నిర్మించారు. పోర్టికో, లివింగ్ రూం, బెడ్ రూం, కిచెన్‌తో ఇంటి నిర్మాణం పూర్తయింది. వర్షం పడుతున్న సమయంలో ఇంట్లో నీరు చేరకుండా చెక్క పలకల మధ్య వాటర్ ప్రూఫ్ పేస్ట్ ఉపయోగించారు. అదే విధంగా, అదనపు రక్షణ కోసం, ఇంటి పైకప్పు ప్రాంతంలో మట్టి పలకలు ఏర్పాటు చేశారు. సాధారణంగా ఇంటి నిర్మాణం సమయంలో నాలుగు వైపులా 'కాలమ్ బాక్స్' అనే సిమెంట్ కలిపిన కాంక్రీట్ పిల్లర్స్ నిర్మిస్తుంటారు. కానీ, ఈ ఇంటి స్థిరత్వం కోసం బరువైన కలపతో నాలుగు వైపులా స్తంభాలు నిర్మించారు. పడక గదిలో బట్టలు, ఇతర వస్తువులు ఉంచడానికి దుంగలతో అల్మారా ఏర్పాటు చేశారు. పశ్చిమ కనుమల దిగువన ఉన్న పరంబు గ్రామంలో కలపతో నిర్మించిన ఈ ఇల్లు అందర్నీ ఆకట్టుకుంటోంది. ఈ విషయమై సోమసుందరం మాట్లాడుతూ... విదేశాల్లో మాత్రమే కొయ్య పలకలతో ఇళ్లు నిర్మిస్తుంటారని, దక్షిణ తమిళనాడులో ఇలాంటి ఇల్లు నాకు తెలిసినంత వరకు ఎవరూ నిర్మించలేదన్నారు. ఖర్చు పరంగా పెద్ద వ్యత్యాసం లేదన్నారు. 600 చదరపు అడుగుల చెక్కలతో ఇల్లు నిర్మించుకొనేందుకు రూ.15 లక్షల నుంచి రూ.16 లక్షల వరకు ఖర్చవుతుందని తెలిపారు. ఏడాదిలో ఇంటి నిర్మాణాలు పూర్తిచేశామన్నారు.


కొయ్య పలకలతో నిర్మించిన ఇల్లు



ఘనంగా అయనావరం రక్షణ సైన్యం సంఘ వార్షికోత్సవం


వార్షికోత్సవంలో సంఘ నిర్వాహకులు, అతిథులు

ప్యారీస్, ఆగస్టు 4: స్థానిక అయనావరం రైల్వే క్వార్టర్స్ ప్రాంగణంలోని రక్షణ సైన్యం సంఘ 92వ వార్షికోత్సవం ఆదివారం ఘనంగా జరిగింది. కోర్ ఆఫీసర్లు మెరుపు విక్టర్ ఇమ్మానుయేల్, ఎంపీ రత్ననివేదిత అధ్యక్షతన జరిగిన ఈ వేడుకల్లో కార్యదర్శి సూరిపోగు థామస్ వార్షిక నివేదిక చదివి వినిపించారు. సంఘం తరఫున నిర్వహిస్తున్న ఆధ్యాత్మిక, సామాజిక, సాంఘిక కార్యక్రమాలను వివరించారు. సార్జంట్ మేజర్ వి.సాల్మన్, ట్రెజరర్ గొల్లపల్లి ప్రభుదాస్, ఎఫ్ఎమ్ ఎస్ఎన్ రాజ్‌కుమార్, భలబద్ర సుమన్, పాలిపోగు పురుషోత్తం, ఎన్.నోవా, తాటిపర్తి రవికుమార్ తదితరులు ఏర్పాట్లు పర్యవేక్షించారు. ముఖ్యఅతిథులుగా లెఫ్టినెంట్ కల్నల్ కెల్లియల్ స్టాలిన్, లెఫ్టినెంట్ కల్నల్ మాసిలామణి స్టాలిన్, మేజర్ జె.విమల్ రీనా, మేజర్ వి.జీన్ కల్విన్, సదరన్ రైల్వే డిప్యూటీ సీఎంఈ బి.ఆనంద్ తదితరులు పాల్గొని, సీనియర్ బోధకులు ఎం.జక్కరయ్య, సంఘ పెద్దలను శాలువ కప్పి ఘనంగా సత్కరించారు. ఈ వేడుకల్లో స్త్రీల సమాజం, యూత్, సండే స్కూల్ చిన్నారులు, టీచర్లు సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించారు.

అరుంధతీయుల సంక్షేమమే బీజేపీ లక్ష్యం

● కేంద్ర మంత్రి ఎల్.మురుగన్

ప్యారీస్, ఆగస్టు 4: అరుంధతీయుల సంక్షేమమే బీజేపీ లక్ష్యమని, ప్రధాని నరేంద్ర మోదీ ఈ వర్గాల జీవనశైలి మెరుగుపరిచేలా పలు పథకాలు ప్రవేశపెడుతున్నారని కేంద్ర మంత్రి ఎల్.మురుగన్ పేర్కొన్నారు. భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు ఈ నెల 1వ తేది ఎస్సీ కులాలకు రాష్ట్రాల ద్వారా వర్గీకరణ చేసుకోవచ్చని తీర్పు ఇవ్వడం తెలిసిందే. మాదిగ జాతి కోసం ఈవీ చిన్నయ్య దాఖలు చేసిన పిటిషన్‌ను 2004 నవంబరు 5న సుప్రీంకోర్టు కొట్టివేసింది. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంద కృష్ణ మాదిగ ఈ కేసును పరిగణలోకి తీసుకొని అన్ని రాష్ట్రాలకు ఎస్సీ వర్గీకరణ చేయాలని పెద్ద ఎత్తున ఉద్యమాలు చేశారు. ఎట్టకేలకు అరుంధతీయులకు మద్దతుగా సుప్రీంకోర్టు వెలువరించిన తీర్పును కేంద్ర మంత్రి మురుగన్ స్వాగతించారు. ఆదివారం ఆయన్ను ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధ్యక్షుడు లోకేష్‌కుమార్, నిర్వాహకులు ఎంఎం కొండయ్య, కె.సుకుమార్, బి.వసంతరావు, ఇరకట్ల నాగభూషణం, టి.గోపి, డీవై శ్రీనివాసన్ తదితరులు మర్యాదపూర్వకంగా కలుసుకొని పూలమాలలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు.


కేంద్ర మంత్రి మురుగన్‌ను సత్కరిస్తున్న లోకేష్‌కుమార్ తదితరులు

ఊబకాయంపై ముగిసిన సదస్సు

చెన్నై, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని జెమ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో 'ఒబెసికాన్' పేరుతో ప్రారంభమైన 7వ వార్షిక సదస్సు ఆదివారం ముగిసింది. దేశం నలుమూలల నుంచి 200 మందికి పైగా సర్జన్లు, ఫిజీషియన్లు, క్లినికల్ సైకాలజిస్టులు, ఎండోక్రినాలజిస్టులు పాల్గొన్నారు. కాలిఫోర్నియాకు చెందిన గ్యాస్ట్రో ఎంటరాలజిస్టులు పళనియప్పన్ మాణిక్యం, పాల్స్ శ్రీరామచంద్రా హాస్పిటల్‌కు చెందిన డాక్టర్ జేవీ బాలసుబ్రమణియన్, జెమ్ ఆసుపత్రికి చెందిన ప్రవీణ్‌రాజ్ తదితరులు ఈ సదస్సులో అమూల్యమైన సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రి చైర్మన్ డాక్టర్ సి.పళనివేలు మాట్లాడుతూ.. ఊబకాయం సమస్యపై చర్చించడానికి ఈ సదస్సు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు.


సదస్సులో వైద్య నిపుణులు



నూతన మాతృమూర్తుల కోసం ఉచిత హెల్ప్‌లైన్

చెన్నై, ఆగస్టు 4 (ఆంధ్రజ్యోతి): నగరంలోని సీతాపతి హాస్పిటల్ నిర్వాహకులు కొత్త మాతృమూర్తుల కోసం ఉచిత బ్రెస్ట్ ఫీడింగ్ కన్సల్టేషన్ హెల్ప్‌లైన్‌ను ఏర్పాటు చేశారు. ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్ని పురస్కరించుకుని ఆదివారం ఈ హెల్ప్‌లైన్‌ను ప్రారంభించారు. సీనియర్ గైనకాలజిస్ట్, ఆసుపత్రి డైరెక్టర్ డాక్టర్ ఉమ, ఆసుపత్రిలోని శిశుజనన అధ్యాపకురాలు రేఖా సుదర్శన్ తదితరులు ఈ హెల్ప్‌లైన్‌ను లాంఛనంగా ప్రారంభించారు. అదే విధంగా 'మదర్స్ సపోర్ట్ క్లబ్' కూడా ప్రారంభమైంది.